www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 04 సంచిక : 033 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com మంగళవారం 19 - 05 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Guntur,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



వరంగల్ లో రౌడీషీటర్లతో రోడ్డుపై పరేడ్ చేయించిన పోలీసులు

# భారత్,నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఇంజినీరింగ్ విభాగాల్లోనూ ఇరుదేశాల మధ్య అనేక ఒప్పందాలు కుదిరాయ్: ప్రధాని మోదీ
- అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.
- వివిధ రంగాల్లో పరిశోధనల కోసం నార్వే నుంచి మేము సాయం తీసుకుంటాం
- ఇస్రో, నార్వే స్పేస్ ఏజెన్సీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.
- నార్వే నుంచి సాంకేతికత, పెట్టుబడులు భారత్ కు వస్తున్నాయి.

**ఉగ్రవాదానికి వ్యతిరేకంగా- భారత్‌కు నార్వే అండగా నిలిచింది: ప్రధాని మోదీ**




**ఢిల్లీ :** అత్యంత క్లిష్టసమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, భారతదేశానికి, నార్వే అండగా నిలిచి, తన నిజమైన స్నేహాన్ని చాటుకుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. సోమవారం నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన తరువాత, ప్రధాని మోదీ పలు కీలక అంశాలపై మాట్లాడారు. సైనిక ఘర్షణల ద్వారా మాత్రమే శాశ్వత శాంతిని - మిగతా 2 లో

## కర్ణాటకలో రెండు ఏనుగుల భీకరపోరు.. పర్యాటకురాలి మృతి...

- కర్ణాటక దుబారే ఏనుగుల శిబిరంలో విషాదం
- రెండు ఏనుగుల మధ్య గొడవతో అనూహ్య ఘటన
- చెన్నైకి చెందిన మహిళా పర్యాటకురాలు దుర్మరణం
- తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఘటనపై అటవీశాఖ అధికారుల విచారణ




**ఢిల్లీ :** కర్ణాటకలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన దుబారే ఎలిఫెంట్ క్యాంప్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రెండు ఏనుగులు గొడవ పడుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో చెన్నైకి చెందిన ఓ మహిళా - మిగతా 2 లో

## ఆలయ పూజారుల జీతాలపై పిల్.. విచారణకు సుప్రీంకోర్టు నో

- ప్రభుత్వ నియంత్రణలోని ఆలయ పూజారుల జీతభత్యాలపై దాఖలైన పిల్ తిరస్కరణ
- ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు ధర్మాసనం
- సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ అనుమతి
- పూజారులను ఉద్యోగులుగా గుర్తించాలని పిటిషన్‌లో అభ్యర్థన







## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు: ధర్మపురి అర్వింద్



- మహేశ్ గౌడ్‌ను అణగదొక్కాలనేది రేవంత్ కుట్ర అన్న అర్వింద్
- అందుకే నిజామాబాద్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- కోమటిరెడ్డిని సీఎం చేయాలన్న అర్వింద్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన - మిగతా 2 లో




## త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక ప్రయాణం సుఖమయం

- హైదరాబాద్ మెట్రోకు 60 కొత్త కోచ్‌లు
- ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం
- బెంగళూరు బీఈఎంఎల్‌తో ఒప్పందానికి రంగం సిద్ధం
- 15 నెలల్లో కోచ్‌ల సరఫరాకు సంస్థ హామీ
- పెరగనున్న రైళ్ల ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు ఊరట

# రాష్ట్రంలోని ఊపందుకున్న పలు ప్రాజెక్టులు

**'నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తికావాలి' - రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష**



- పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష
- నిర్దేశిత గడువుకు ప్రాజెక్టులు పూర్తికావాలని సీఎం దిశానిర్దేశం
- వాటర్ మేనేజ్‌మెంట్‌లో ప్రజల భాగస్వామ్యానికి చర్యలు చేపట్టాలన్న సీఎం చంద్రబాబు
- ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు
- రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల
- రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి

**అమరావతి :** : పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా నిర్దేశిత గడు వుకు ప్రాజెక్టులు పూర్తి కావాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. వాటర్ మేనేజ్మెంట్ లో సాగు నీటి సంఘాలతో పాటు ప్రజల భాగ స్వామ్యం కూడా తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. - మిగతా 2 లో

అక్షర టైమ్స్

# సంపాదకీయం

## యుద్ధవేళ.. భారత్ ప్రయోజనాలే ముఖ్యం

ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం ఉధృతమవుతోంది. ఈ యుద్ధం వల్ల గల్ఫ్ దేశాలకు తీవ్ర నష్టాలు వాటిల్లుతున్నాయి. పశ్చిమాసియాను అతలాకుతలం చేస్తోన్న ఈ యుద్ధం అమెరికాతో సహా ప్రపంచవ్యాప్తంగా ప్రతి దేశంపైన అంతో ఇంతో ప్రతికూల ప్రభావం చూపుతోంది. అమెరికా విదేశాంగ విధానంలోని నిర్హేతుకతను ఈ యుద్ధం బహిర్గతం చేసింది. అమెరికా సామ్రాజ్యవాద దురహంకార వైఖరి మరోసారి ప్రపంచానికి తెలిసివచ్చింది. రష్యా, చైనాతో సహా అనేక దేశాలు గత పది రోజులుగా పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒక వైపు ఇరాన్‌తోను, మరోవైపు గల్ఫ్ దేశాలు, అమెరికాతో ఉన్న సంబంధాలే ప్రస్తుత సందర్భంలో భారత్ దౌత్యనీతిని ప్రభావితం చేస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు ఉత్పన్నమైన ప్రతిసారీ భారత్ ఒక నైతిక సవాల్ నెదుర్కోవలసివస్తోంది. 1980 దశకంలో ఇరాన్ఇరాక్ యుద్ధంలో భారత్ తటస్థ పాత్ర పోషించినా, సద్దాం హుస్సేన్ వైపే సానుకూలత చూపింది. అయితే సద్దాం 1990 దశకం తొలినాళ్లలో కువైట్‌ను దురాక్రమించినప్పుడు మొదలైన గల్ఫ్ యుద్ధంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా నిలబడింది. అందుకు దేశ ఆర్థిక ప్రయోజనాలే ముఖ్య కారణం. ఆ యుద్ధం సందర్భంగా ఇరాక్‌పై దాడులకు ఫిలిప్పీన్స్ నుంచి గల్ఫ్‌కు వెళ్లే అమెరికా యుద్ధ విమానాలకు భారత్‌లో ఇంధనం నింపడానికి నాటి ప్రధానమంత్రి చంద్రశేఖర్ ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై పార్లమెంటు లోపల, బయట ఆ ప్రభుత్వంపై పెనుదుమారం చెలరేగింది. చమురు నిల్వలు దాదాపు అంతరించి దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా పతనమవుతున్న రోజులవి. బ్రిటన్, స్విట్జర్లాండ్‌కు 67 టన్నుల బంగారం తీసుకెళ్ళి తాకట్టు పెట్టి రుణం తీసుకోవలసినంత అగత్యమేర్పడిన సందర్భమది. చంద్రశేఖర్ ప్రభుత్వం అలీనోద్యమ విధానాలకు విరుద్ధంగా అమెరికాకు సహాయం చేయడాన్ని నాటి ప్రతిపక్ష నేత రాజీవ్‌గాంధీ తీవ్రంగా గర్హించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటును స్తంభింపజేసింది. ఈ పరిణామాల ఫలితంగా గల్ఫ్ దేశాల దౌత్యవేత్తలు రాజీవ్‌గాంధీని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు. అప్పటి ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా దేశ ఆర్థిక వ్యవస్థ నిజ పరిస్థితిని ప్రతిపక్షాలకు లోపాయికారీగా వెల్లడించి గల్ఫ్ దేశాలకు మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కొన్ని వారాల తర్వాత కువైట్ నుంచి ఇరాక్ సేనలు వెనక్కి వెళ్లిపోయే సమయానికి అమెరికా విమానాలకు భారత్‌లో ఇంధనం నింపే వెసులుబాటును కేంద్రం విరమించింది. ఆ యుద్ధం రోజుల్లో గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్న భారతీయులు 20 లక్షల మంది దాకా ఉండేవారు. అప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ దిగజారి బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం పొందవల్సిన దుస్థితిలో ఉన్నది. నేడు భారత్ ఖజానాలో దాదాపు 750 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. అప్పుడైనా ఇప్పుడైనా దేశ ఆర్థిక ప్రయోజనాలే ప్రభుత్వానికి కీలకమైనవి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గల్ఫ్‌లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలలో అవి దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే వ్యవహరించాయి. ఈ రోజు కోటి మంది భారతీయులు అమెరికా మిత్ర రాజ్యాలైన గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలుగా ఉన్నారంటే అందుకు 1991లో చంద్రశేఖర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణమనడం సత్యదూరం కాదు. గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులలో ఒంటెల కాపరులు మొదలు, వైద్యుల దాకా అనేక వృత్తులవారు ఉన్నారు. గల్ఫ్ దేశాలలో మన వాణిజ్య ప్రయోజనాలూ విశేషంగా ఉన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి చమురు ఒక ప్రాథమిక అవసరం. తనకు అవసరమైన చమురులో దాదాపు 85 శాతాన్ని గల్ఫ్ దేశాల నుంచే భారత్ దిగుమతి చేసుకుంటోంది. రోడ్లపై వాహనాల నుంచి పంట పొలాలకు అవసరమైన యూరియా, వంటగదులలో వినియోగించే గ్యాస్, ఇతరత్రా అనేక పరిశ్రమలకు అవసరమైన సామగ్రి, రసాయనాలు ఈ చమురు నుంచే లభిస్తాయి. యుద్ధం ప్రారంభమైన వారం రోజులకే మన దేశంలోని రెస్టారెంట్లు ఆందోళన చెందుతున్నాయంటే గల్ఫ్ దేశాల నుంచి చమురు దిగుమతులు నిలిచిపోతే ఏర్పడే పరిస్థితిని ఊహించుకోవచ్చు. పీపా చమురు ధర ఒక డాలర్ చొప్పున పెరిగినా భారత్ అదనంగా రూ. 16 వేల కోట్లు నష్టపోతుంది. ఇది విస్మరించలేని వాస్తవం. ఐరోపా, అమెరికా, ఇంకా ఆఫ్రికా విమానయానానికి కూడా గల్ఫ్ దేశాల గగనతలం కీలకవారధిగా ఉండడంతో భారతీయ విమానయానం అతలాకుతలమైంది. ఇరాన్ చమురుపై కీలకంగా ఆధారపడ్డ చైనా, ఇరాన్ ఉత్పాదక డ్రోన్లతో ఉక్రెయిన్‌పై దాడులు కొనసాగిస్తున్న రష్యాకు లేని తొందరపాటు భారత్‌కు ఉండకూడదు.

## ఆలయ పూజారుల జీతాలపై పిల్.. విచారణకు సుప్రీంకోర్టు నో

**మొదటిపేజీ తరువాయి -** దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సేవాదార్లు, ఇతర సిబ్బందికి ఏకరీతి వేతనాలు, సంక్షేమ ప్రణాళికను రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ఈ పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఆధీనంలోని ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సిబ్బంది వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించేందుకు జ్యూడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. వేతనాల కోడ్ 2019లోని సెక్షన్ 2(కే) ప్రకారం పూజారులను, ఆలయ సిబ్బందిని 'ఉద్యోగులు'గా గుర్తించి, వారికి కనీస వేతనం, ఇతర కార్మిక సంక్షేమ రక్షణలు కల్పించాలని అభ్యర్థించారు. ప్రభుత్వాలు ఆలయాలపై పరిపాలన, ఆర్థిక నియంత్రణ చేపట్టినప్పుడు ప్రభుత్వానికి పూజారుల మధ్య యజమాని–ఉద్యోగి సంబంధం ఏర్పడుతుందని పిటిషనర్ వాదించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో పూజారులు, సిబ్బంది కేవలం రూ.1,000 నుంచి రూ.5,000 మధ్య ఉన్న నామమాత్రపు గౌరవ వేతనాలు, దక్షిణలపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి పెన్షన్, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రత కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆలయాల నియామకాలు, ఆదాయంపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటూ, అక్కడి సిబ్బందికి కార్మిక సంక్షేమ ప్రయోజనాలు నిరాకరించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 కింద కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు.అయితే, ధర్మాసనం ఈ పిల్ విచారణకు విముఖత వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు స్వేచ్ఛనిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ్ కోరారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. పిటిషనర్ ఉపసంహరించుకున్న కారణంగా ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్లు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కర్ణాటకలో రెండు ఏనుగుల భీకరపోరు.. పర్యాటకురాలి మృతి...

**మొదటిపేజీ తరువాయి -**పర్యాటకురాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన కొడగు జిల్లాలో జరిగింది.వివరాల్లోకి వెళితే, దుబారే శిబిరంలోని ఏనుగులకు మావటీలు కొలనులో స్నానం చేయిస్తున్నారు. ఆ సమయంలో అకస్మాత్తుగా రెండు ఏనుగులు ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటూ తీవ్రంగా ఘర్షణకు దిగాయి. దీంతో అక్కడున్న పర్యాటకులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ క్రమంలో ఓ ఏనుగు అదుపుతప్పి పర్యాటకుల వైపు దూసుకొచ్చి, చెన్నైకి చెందిన మహిళపై పడిపోయింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు విచారణకు ఆదేశించారు. ఏనుగులకు స్నానం చేయించేటప్పుడు భద్రతాపరమైన లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలో దుబారే ఏనుగుల శిబిరం చాలా ప్రసిద్ధి చెందింది. రోజూ వందల సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఈ దురదృష్టకర ఘటన నేపథ్యంలో పర్యాటకుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

## కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వం.. సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం

**మొదటిపేజీ తరువాయి -** గవర్నర్ ఆర్లేకర్ ఆయనతో ప్రమాణం చేయిం చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సతీశన్‌తో పాటు మరో 20 మంది ఎమ్మెల్యేలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కొత్త మంత్రివర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు రమేశ్ చెన్నితాల, కే. మురళీధరన్, ఏపీ అనిల్ కుమార్‌లకు స్థానం లభించింది. అలాగే, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్ కూడా కేబినెట్‌లో చేరారు. మిత్రపక్షాల నుంచి ఐయూఎంఎల్ సీనియర్ నేత పీకే కున్హాలికుట్టి, ఆర్ఎస్పీ నేత షిబు బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్ (జాకబ్) నేత అనూప్ జాకబ్ వంటి ప్రముఖులు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ వేడుకకు వేలాది మంది యూడీఎఫ్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

### రాజకీయ ప్రత్యర్థికి హోం శాఖ.. సతీశన్ సంచలనం

కేరళ రాజకీయాల్లో ఓ అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి వీడీ సతీశన్, అత్యంత కీలకమైన హోం శాఖను తన వద్ద ఉంచుకోకుండా పార్టీలోని తన రాజకీయ ప్రత్యర్థిగా పేరున్న సీనియర్ నేత రమేశ్ చెన్నితాలకు కేటాయించారు. ఇది పార్టీలో అంతర్గత విభేదాలకు ముగింపు పలికి, సమన్వయంతో ముందుకు సాగాలనే సంకేతాలను ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని చెన్నితాల ధ్రువీకరించారు. "పదేళ్ల తర్వాత యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన ఈ రోజు కేరళ ప్రజలకు శుభదినం. ప్రజలకు సుపరిపాలన అందించడం మా కర్తవ్యం. నేను హోం శాఖ బాధ్యతలు చేపట్టబోతున్నాను" అని ఆయన తెలిపారు.

### స్పష్టమైన ఆధిక్యంతో యూడీఎఫ్ విజయం

ఈ నెల 4న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో యూడీఎఫ్ కూటమి అద్భుత విజయం సాధించింది. మొత్తం 140 అసెంబ్లీ స్థానాలకు గాను యూడీఎఫ్ 106 సీట్లు గెలుచుకుంది. ఇందులో కాంగ్రెస్ పార్టీకి 63, దాని ప్రధాన మిత్రపక్షానికి 22 సీట్లు దక్కాయి. మరోవైపు, అధికారంలో ఉన్న వామపక్ష కూటమి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) కేవలం 35 స్థానాలకే పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. సీపీఎం 26, సీపీఐ 8 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. దేశంలో వామపక్షాలు అధికారంలో ఉన్న చివరి రాష్ట్రమైన కేరళలో కూడా అధికారం కోల్పోవడం గమనార్హం.

## ఎన్నికల టీమ్‌కు కసరత్తు!?

**మొదటిపేజీ తరువాయి -** ముఖ్య మంత్రి, రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో చ ర్చించినట్టు తెలిసింది. అయితే ప్రభుత్వం, పార్టీలో చేయబోయే మార్పులు చేర్పులు రాష్ట్ర అవతరణకు (జూ న్ 2) ముందా? తర్వాతా? అనే అంశపై ఇంకా స్పష్టత రాలేదని ఈ వర్గాల సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వచ్చే నెల జూన్ 7 నాటికి సగం పదవీకాలం (రెండున్నర ఏళ్లు) పూర్తికానుండడంతో ప్రభుత్వ, పార్టీ పనితీరుపై అధిష్టానం ఒక అంచనాకు వచ్చినట్టు చెబుతున్నారు. మంత్రిమండలిలో రెండు బె ర్తుల భర్తీ పూర్తికాకుండానే సగం పదవీకాలం ముగిసింది. కనీసం మిగిలిన రెండున్నర ఏళ్ల వ్యవధిలో అ యినా పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని అధిష్టానం భావిస్తోన్నట్టు తెలిసింది. ప్రస్తుత మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లేని జిల్లాలకు, సామాజిక వర్గాలకు ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు కేటాయించి వచ్చే ఎన్నికలలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చే టీమ్‌ను ఏర్పాటు చేయాలన్నది అధిష్టాన పెద్దలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తోన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగే ఈ రెండున్నర ఏళ్ల వ్యవధిలో ప్రస్తుత మంత్రుల పనితీరు, వ్యవహారశైలి, తరచూ వివాదాలు, ఆరోపణలు తదితర కోణాల నేపథ్యంలో ఒకరిద్దరికి ఉద్వాసన పలికి కొత్తవారిని మంత్రిపదవులు కట్టబెట్టే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నిక లను సీరియస్‌గా తీసుకోకుండా నిర్లక్షంగా వ్యవహరించిన ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన ఇద్దరు మంత్రులపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కూడా ఈ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరూ తరచు వివాదాలలో చిక్కుకోవడం వల్ల ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని, వారి పట్ల అధిష్టానం కూడా తీవ్ర అసహనంతో ఉన్నట్టు ఈ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వారిద్దరిని మంత్రిమండలిని నుంచి తప్పించి వారి సామాజిక వర్గాలకు చెందిన వారికే తిరిగి మంత్రి పదవులు కట్టబెడితే ఎలాంటి సమస్య ఉండదనే కోణంలో అధిష్టానం యోచిస్తోన్నట్టు తెలిసింది. ఇలా ఉండగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు ప్రస్తుత మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లేదు. అలాగే ఎస్టీలలో లంబాడి సామాజిక వర్గానికి కూడా మంత్రి పదవి దక్కలేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంత్రి పదవి ఆశించిన ప్రేమ్‌సాగర్‌రావు తనకు ఇచ్చిన సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని తిరస్కరించారు. ఖాళీగా ఉన్న రెండు మంత్రిపదవులకు పై సమీకరణలను పరిగణనలోకి తీసుకొని భర్తీ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రాతినిధ్యం లభించని నిజామాబాద్ జిల్లా నుంచి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి, లంబాడి సామాజిక వర్గం నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఇలా ఉండగా పనితీరు బాగాలేని మంత్రులను తప్పించి కొత్తవారికి అవకాశం ఇచ్చే పక్షంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్లు పరిశీలనకు వచ్చే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పునర్ వ్యవస్థీకరణ కారణంగా ప్రస్తుత మంత్రుల శాఖలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉండటంతో కీలకమైన శాఖల కోసం కొందరు మంత్రులు ఇప్పటికే అధిష్టాన పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు కూడా సమాచారం. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీ , మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ పరిషత్ ఎన్నికలకు, రాష్ట్ర అవతరణకు ముందు వెనుకాల జరగడం మాత్రం ఖాయమని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆ దిశగా అధిష్టాన పెద్దలు రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు కూడా చెబుతున్నారు.

## రాష్ట్రంలోని ఊపందుకున్న పలు ప్రాజెక్టులు

**మొదటిపేజీ తరువాయి -** భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి.

సస్యశ్యామలంగా రాయలసీమ : హంద్రీ–నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు.

పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ఇలా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు ఊపందుకున్నాయి,

## భారత్ లో... బట్టతలకు హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న ఉగ్రవాది!

**మొదటిపేజీ తరువాయి -** పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది హెయిర్ ప్లాంటేషన్ కోసం తన ఉగ్రదాడిని వాయిదా వేసుకున్న ఘటన ఆశ్చర్యం కలిగిస్తోంది. ఓ కేసు విచారణలో ఈ విషయం వెలుగు చూడటంతో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు నివ్వెరపోయారు. జమ్ము కశ్మీర్ పోలీసులు గత నెల జరిపిన ఆపరేషన్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులు మహమ్మద్ ఉస్మాన్ జాట్, అబు హురెయిరాను అరెస్టు చేసి, దర్యాప్తు కోసం ఎన్ఐఏకు అప్పగించారు.ఎన్ఐఏ అధికారులు ఇటీవల ఉస్మాన్ జాట్ ను విచారించగా నివ్వెరపోయే విషయం వెలుగు చూసింది. లాహోర్‌కు చెందిన ఉస్మాన్ లష్కరే ఉగ్రవాద సంస్థలో శిక్షణ తీసుకున్నాడు. అనంతరం సరిహద్దు దాటి కశ్మీర్ లోయలోకి జొరబడ్డాడు. జమ్ము కశ్మీర్ వెలుపల స్లీపర్ సెల్స్‌ను ఏర్పాటు చేసే పనిని తమకు అప్పగించినట్లు విచారణలో అంగీకరించాడు. ఈ విచారణలో మరో ఆసక్తికర విషయం కూడా వెలుగుచూసింది. తనకు జుత్తు ఊడిపోవడంతో బట్టతల సమస్యతో బాధపడుతున్నానని, దీంతో తనలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిందని అతను అధికారులకు తెలియజేశాడు. మరో ఉగ్రవాది అబు హురెయిరా సహాయంతో చికిత్స తీసుకున్నట్లు అతడు విచారణలో తెలిపాడు. శ్రీనగర్‌లోని ఒక క్లినిక్‌లో ఉస్మాన్ జాట్ రహస్యంగా హెయిర్ ప్లాంటేషన్ చేయించుకున్నాడు. కొన్నిసార్లు రాత్రంతా క్లినిక్‌లోనే ఉన్నట్లు చెప్పాడు. చికిత్స పూర్తయ్యాక ఉస్మాన్ జాట్ జమ్మూకు చేరుకున్నాడు. అక్కడి నుంచి బస్సులో పంజాబ్ చేరుకున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఆ తర్వాత అతడు నకిలీ ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్టు కోసం ప్రయత్నించాడు. వాటి సాయంతో దేశం విడిచి పారిపోవాలని ప్రణాళిక వేసుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు ఉత్తర కశ్మీర్, శ్రీనగర్‌లో లష్కరే అనుబంధంగా పనిచేస్తున్న ఓవర్ గ్రౌండ్ వర్కర్ నెట్ వర్క్‌ను పోలీసులు ఛేదించారు.

## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు: ధర్మపురి అర్వింద్

**మొదటిపేజీ తరువాయి -** నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు. దేవుళ్ళకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డికి, ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఈ డ్రైనేజీ పనులు ఎప్పటికీ పూర్తికావని ఆయన కుండబద్దలు కొట్టారు. బుల్లెట్ రైల్ కారిడార్, 'ఫ్యూచర్ సిటీ' వ్యవహారాల్లో కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, గతంలో నగరాన్ని అప్‌గ్రేడ్ చేస్తానన్న కేసీఆర్‌నే నమ్మని ప్రజలు, ఇప్పుడు రేవంత్ రెడ్డి చెబుతున్న లేని ఫ్యూచర్ సిటీని అస్సలు నమ్మరని చురకలు అంటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు, జాతీయ పరిణామాలపై అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2039 వరకు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాలేరని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే ప్రకటించారని, దీనర్థం దేశంలో ఇంకో పదేళ్ల పాటు బీజేపీ అధికారంలోనే ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నట్లేనని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి మోసపూరిత రాజకీయ నాయకుడని... కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి నిజాయతీ గల నాయకుడిని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ అధిష్ఠానానికి అర్వింద్ సూచించారు.

## త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక ప్రయాణం సుఖమయం



**మొదటిపేజీ తరువాయి -** హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణికులకు త్వరలోనే పెద్ద ఊరట లభించనుంది. నిత్యం ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసి పోతున్న మెట్రో రైళ్లలో ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసింది. బెంగళూరుకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) నుంచి ఈ కోచ్‌లను కొనుగోలు చేయనున్నారు. ఈ వారంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, బీఈఎంఎల్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో మొత్తం 56 రైళ్లు సేవలందిస్తున్నాయి. ఒక్కో రైలుకు మూడు కోచ్‌లు మాత్రమే ఉండటంతో ప్రతిరోజూ ప్రయాణించే దాదాపు 5 లక్షల మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎల్బీనగర్ – మియాపూర్, నాగోల్ – రాయదుర్గం మార్గాల్లో రైళ్లలో నిలబడటానికి కూడా చోటు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే అదనపు కోచ్‌ల కొనుగోలు అనివార్యంగా మారింది. ఆర్డర్ ఇచ్చిన నాటి నుంచి కేవలం 15 నెలల వ్యవధిలోనే కొత్త కోచ్‌లను సరఫరా చేస్తామని బీఈఎంఎల్ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో రద్దీని అధిగమించేందుకు నాగ్‌పూర్ మెట్రో నుంచి కొన్ని కోచ్‌లను లీజుకు తీసుకోవాలని ప్రయత్నించినా, సాంకేతిక కారణాలతో అది ముందుకు సాగలేదు. అయితే, ఇటీవల హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో కోచ్‌ల కొనుగోలుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. 2015లో సుమారు రూ.1800 కోట్లతో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ రొటెమ్ సంస్థ నుంచి మెట్రో కోచ్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు కొత్త కోచ్‌ల తయారీ కోసం హ్యుందాయ్ తమ సాంకేతికతను బీఈఎంఎల్‌కు బదిలీ చేసేందుకు అంగీకరించింది. దేశంలోని అనేక మెట్రో ప్రాజెక్టులకు విజయవంతంగా కోచ్‌లను సరఫరా చేసిన అనుభవం బీఈఎంఎల్‌కు ఉంది. ఈ 60 కొత్త కోచ్‌లు అందుబాటులోకి వస్తే, రద్దీ మార్గాల్లో రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడంతో పాటు ప్రయాణికులకు సీటింగ్ సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఫలితంగా మెట్రో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా, సుఖవంతంగా మారనుంది.

## భారత్,నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

**మొదటిపేజీ తరువాయి -** సాధించలేమని ప్రధాని మోదీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని, ఉక్రెయిన్ వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 'భారత్ , నార్వే రెండూ కూడా నియమ, నిబంధనలతో కూడిన ప్రపంచ వ్యవస్థను, చర్చలను, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. కేవలం సైనిక ఘర్షణ ద్వారా మాత్రమే ఏ సమస్యనూ పరిష్కరించలేమని మేము ఇద్దరం భావిస్తున్నాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఘర్షణలు వీలైనంత త్వరగా ముగియడానికి, శాంతి స్థాపన కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి మేము మా మద్దతును ఇస్తాం."

**– భారత ప్రధాని మోదీ**

అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాలి నాలుగు ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా స్వీడన్ నుంచి నార్వే రాజధాని ఓస్లో చేరుకున్న కొద్ది గంటల్లోనే మోదీ, ఆ దేశ ప్రధాని స్టోర్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. "పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సంస్థలలో సంస్కరణలు తీసుకురావడం అత్యవసరం. ఈ విషయంలో నేను, నార్వే ప్రధాని ఏకాభిప్రాయంతో ఉన్నాం. అంతేకాదు ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ సమూలంగా నిర్మూలించడం మన ఉమ్మడి బాధ్యత" అని మోదీ స్పష్టం చేశారు.

### నిజమైన స్నేహం

గతేడాది పహల్గాంలో హిందూ పురుషులే లక్ష్యంగా జరిగిన పాక్ ప్రేరిపిత ఉగ్రదాడిలో, భారత్ కు చెందిన 26 మంది పౌరులు మరణించారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన ప్రధాని మోదీ, ఆ క్లిష్ట సమయంలో భారత్ కు నార్వే అందించిన మద్దతును మోదీ కొనియాడారు. "నేను గత ఏడాదే నార్వేలో పర్యటించాల్సి ఉంది. కానీ పహల్గాం ఉగ్రదాడి కారణంగా ఆ పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఆ క్లిష్ట సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నార్వే, భారతదేశానికి అండగా నిలబడి, నిజమైన స్నేహాన్ని చాటుకుంది. ఈ రోజు నేను నార్వేను సందర్శిస్తున్న తరుణంలో, వారు చూపిన సంఘీభావానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."


**– భారత ప్రధాని నరేంద్ర మోదీ**

చాలా ప్రయోజనాలున్నాయ్ ఇటీవల భారత్, ఈయూ మధ్య చారిత్రక ఒప్పందం జరిగిందని, దీని వల్ల భారత్ , నార్వేలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయన అన్నారు. "భారత్ , నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. నార్వే నుంచి సాంకేతికత, పెట్టుబడులు భారత్ కు వస్తున్నాయి. అలాగే వివిధ రంగాల్లో పరిశోధనల కోసం నార్వే నుంచి మేము సాయం తీసుకుంటాం. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ ఇరుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. డడ ఇక ఇరుదేశాల మధ్య ఉన్న గ్రీన్ స్ట్రేటజీ వల్ల ప్రపంచ దేశాలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మారిటైమ్ భద్రత విషయంలోనూ మేము నార్వేతో కలిసి పనిచేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశం నేతృత్వంలోని ఇండో–పసిఫిక్ మహాసముద్రాల చొరవ (ఇండో–పసిఫిక్ ఓషన్స్ ఇనీషియేటివ్ )లో చేరాలని నార్వే తీసుకున్న నిర్ణయాన్ని కూడా మోదీ అభినందించారు. "రెండు ప్రధాన సముద్రతీర దేశాలుగా, మేము సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ, సముద్ర భద్రత, సామర్థ్య పెంపుదలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేస్తాం" అని అన్నారు.

### మోదీకి నార్వే అత్యున్నత పురస్కారం

అంతకు ముందు, ప్రధాని నరేంద్ర మోదీకి, నార్వే తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది రాయల్ నార్వేజియన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను ప్రదానం చేసింది. ఇది మోదీకి లభించిన 32వ అంతర్జాతీయ పురస్కారం కావడం గమనార్హం.

## రిక్షా తొక్కుతూ నిరసన వ్యక్తం చేసిన అంబటి రాంబాబు



**మొదటిపేజీ తరువాయి -** ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఇంధన ధరలు అత్యంత ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు చెప్పిన 'సంపద సృష్టి', 'సుపరిపాలన' అంటే ఇదేనా అంటూ నిలదీశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర పన్నులను తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేస్తామని హామీలు గుప్పించిన నారా లోకేష్, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను నట్టేట ముంచారని అంబటి రాంబాబు మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వానికి కేవలం కమీషన్లు వచ్చే పనులపైనే శ్రద్ధ ఉందని, ప్రజల కష్టాలు వారికి పట్టడం లేదని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు చెప్పిన మాటలకు, ఇప్పుడు చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. ఒకవైపు ఇంధన ధరల భారంతో సామాన్యుడు నలిగిపోతుంటే, మరోవైపు ఆర్టీసీ, మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దుయ్యబట్టారు. తక్షణమే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోతే వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కేవలం వైసీపీ నేతలపైనే కాకుండా, టీడీపీతో కలిసి ఉన్న జనసేన పార్టీ నేతలపై కూడా అమలు చేస్తున్నారని ఆరోపించారు. ముట్లూరులో జరిగిన ఘర్షణల నేపథ్యంలో జనసేన కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని, అదే సమయంలో టీడీపీకి చెందిన కల్యాణ చక్రవర్తిపై ఉన్న కేసులను మాత్రం ప్రభుత్వం దొడ్డిదారిన మాఫీ చేస్తోందని వివరించారు. తన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడతానని ప్రగల్భాలు పలికే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తన సొంత పార్టీ వారికి అన్యాయం జరుగుతున్నా ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తమను గెలిపించిన సొంత ఓటర్లు, కార్యకర్తలపైనే అధికార మదంతో కేసులు పెడుతూ వేధిస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో జనాభా సమతుల్యత కోసం ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై స్పందిస్తూ.. అసలు అలాంటి విషయాల గురించి మాట్లాడే నైతిక హక్కు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదంటూ అంబటి రాంబాబు తీవ్రంగా విమర్శించారు.

# మండుతున్న ఎండల్లో మానవత్వం చాటిన సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్





**కాకినాడ:మే18.అక్షర టైమ్స్:–**కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ మెయిన్ రోడ్డులో సమైక్య వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో భారీగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. కాకినాడ నగరంలో భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, సమైక్య వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ గవర్నమెంట్ జి.బి.హెచ్ మెయిన్ రోడ్ లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజలకు చల్లని ఉపశమనం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.జి.జి .హెచ్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, ఆటో డ్రైవర్లు, కార్మికులు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండల్లో దాహార్తితో అలసిపోయిన ప్రజలు మజ్జిగ సేవించి ఉపశమనం పొందారు.ఈ సందర్భంగా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాపికులు, కాకినాడ జిల్లా అధ్యక్షులు కొంగు. సందీప్ రాజు మాట్లాడుతూ, జర్నలిస్టులు వార్తలకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా ముందుంటారని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బలకు గురికాకుండా చల్లని పానీయాలు అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని అలాగనే మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ తరపున చేస్తామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాపికులు, కాకినాడ జిల్లా అధ్యక్షులు కొంగు సందీప్ రాజ్, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షురాలు కొంగు జాక్విలిన్ , కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బుంగ. సత్యనారాయణ, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి బోరా విజయ్, కాకినాడ జిల్లా కార్యదర్శులు ఎం. శ్రీధర్, జె. స్వామి, ట్రెజరర్ పి. రామకృష్ణ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి. అశోక్, జోడ చైతన్య కుమార్, యు.దుర్గారావు డి.భూపతి రాజా, టి. కృష్ణ, పెద్దిరెడ్డి నరేష్ కుమార్, యువకులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో నిర్వాహకులను పలువురు అభినందించారు.




www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా


# ఆధార్ కోల్పోతున్న ఆదివాసీలను ఆదుకోవాలి

**- పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు**





**రంపచోడవరం,మే18.అక్షర టైమ్స్:–ప్రతినిధి చాంద్ర సురేష్ :** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ నందు పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ కి ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా తెల్లని శేఖర్ మాట్లాడుతూ...పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ ఐన దేవారం గ్రామస్తులు (1) తెల్లం శ్రీనివాసు దొర,(2) సుండం రాజన్న దొర (3) తెల్లం బాను మూర్తి దొర (4) కారం రవికుమార్ దొర (5) తెల్లం గౌతమ్ దొర అనివారికి ఆధార్ కార్డులు పనిచేయకపోవడంతో ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అయిన (1) సామాజిక పెన్షన్లు (2) ఆహార భద్రత చట్టం ద్వారా అందించే రేషన్ సరుకులు (3) అన్నదాత సుఖీభవ (4) పీఎం కిషన్ (5) పీఎం జన్మన్ (6) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మొదలైన పథకాలకు అనర్హులుగా ఉన్నారని,ఆదివాసీ ప్రజలు చదువుకోకపోవడం వలన ఆధార్ కార్డులపై సంపూర్ణ అవగాహన కల్పించేవాళ్లు లేకపోవడంతో గతంలో తీసుకున్న ఆధార కార్డు తమ వద్ద ఉంది అనుకుంటున్నారు గాని ప్రభుత్వం తీసుకుంటున్న నిబంధనలకు అనుగుణంగా ఆ ఆధార్ కార్డు కి అప్డేట్ చేయించాలి మరియు ఫోన్ నెంబరు లింక్ చేయించాలి అనేటువంటి అవగాహన లేక ఆదివాసీ ప్రజల ఆధార్ కార్డులు చాలావరకు డెడ్ అయిపోయి ఉన్నాయి అన్నారు.ఈ సమస్య ఒక దేవారం గ్రామ పంచాయతీయే కాకుండా దేవీపట్నం మండలం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మారుమూల గ్రామాల్లో ఆదివాసీ ప్రజలు ఆధార్ కార్డులు అప్డేట్ లేకపోవడంతో చనిపోయిన కార్డులను ఎక్కడ బతికించుకోవాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. ఈ ఆదివాసీ పేద ప్రజలంతా రోజువారి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.ఆదివాసీ ప్రజలుఆధార్ కార్డులు ఆధారం కోల్పోయేలా చేయటమంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉల్లంఘన కింద వస్తుందన్నారు.ఈ విషయంపై పోలవరం జిల్లా కలెక్టర్ వారికి ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెలియజేయడంతో ఆధార్ హెడ్ ఆఫీస్ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐఏ) హైదరాబాద్ వారితో మాట్లాడి ఆధార్ కార్డులు తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,సరస్వతి మొదలైన వారు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**- జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలి**

**- బహుజన ఐక్య సమితి బిఎస్ఎస్ డిమాండ్**



**కాకినాడ,మే18.అక్షర టైమ్స్:–**కర్నూలు జిల్లా కలెక్టర్ కి బి.ఎస్.ఎస్ (కర్నూలు జిల్లా) నాయకులు ఫిర్యాదు పత్రం సమర్పించారు.మంత్రాలయం పవిత్ర పుణ్యక్షేత్ర ప్రాంతంలో భారీ స్థాయిలో అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు, అనుమతి లేని లేఅవుట్లు కొనసాగుతున్నాయని, వాటిపై జిల్లా స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అదేవిధంగా జగనన్న హౌస్ సైట్ కాలనీలలో ప్రభుత్వ ఓపెన్ స్పేస్ / వికెట్ ల్యాండ్ ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బి.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మరియు రాష్ట్ర కన్వీనర్ కురువ వీరేష్ మాట్లాడుతూ, మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు, మాధవరం, నాగులదిన్నె రోడ్డు వైపులా కోట్ల రూపాయలతో ప్రైవేట్ వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్నప్పటికీ వాటికి సంబంధించి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదన్నారు. అలాగే మంత్రాలయం జగనన్న హౌస్ సైట్ కాలనీలో సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ నేటి వరకు సరైన రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, వీధిలైట్లు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసినప్పటికీ నీటి సరఫరా లేక ప్రజలు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేసి జీవించే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాత్రి సమయంలో కాలనీలో చీకటి ఉండటంతో పురుగులు, విషసర్పాల భయంతో మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. కనుక అక్రమ వెంచర్లపై చర్యలతో పాటు జగనన్న కాలనీలలో వెంటనే మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి .ఎస్.ఎస్ నాయకులు ప్రభాకర్, హుస్సేని, వీరమ్మ, మౌలా సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలకు వేగవంత పరిష్కారానికి చర్యలు

**ఎమ్మెల్యే కొండబాబు హామీ**





**కాకినాడ,మే18.అక్షర టైమ్స్:–**ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన కార్పొరేషన్ అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై తమ సమస్యలను వెల్లడించే అవకాశం కల్పించడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి నగరంలోని వివిధ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వితంతు, దివ్యాంగుల పెన్షన్లు, ఇల్లు స్థలాల మంజూరు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల మరమ్మతులు, డ్రైనేజీల శుభ్రత, రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం దాదాపు 120 అర్జీలు అందాయి.. ప్రతి అర్జీని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా త్రాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, వితంతు పెన్షన్లు వంటి ప్రజల నిత్యావసర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్వో శైలజ, డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్లు నాయుడు, రాంబాబు, హౌసింగ్ ఏడీ, పి–4 సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ అప్పుల పాలనతోనే ఇంధన భారం - ప్రజలను మభ్యపెట్టేందుకే ధర్నాలు

**ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ,మే18.అక్షర టైమ్స్:–**ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ ఆర్థిక అస్థిరతల ప్రభావంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం వృథా కాకుండా పొదుపు చర్యలు చేపడుతోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.సోమవారం కాకినాడలో స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక పరిస్థితులను ముందుగానే అంచనా వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఖర్చులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వ వ్యయాలను తగ్గించే దిశగా సీఎం స్వయంగా తన కాన్వాయ్‌ను కూడా తగ్గించుకున్నారని గుర్తు చేశారు. ప్రజాధనాన్ని ఆదా చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ చేస్తున్న నిరసనలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని ఎమ్మెల్యే విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని, విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపారని ఆరోపించారు. అప్పట్లో ప్రజలపై అధిక వ్యాట్ భారం మోపి ఇంధన ధరలు పెరగడానికి కారణమైన వారే ఇప్పుడు ధర్నాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజా ధనాన్ని అభివృద్ధికి కాకుండా రాజకీయ ప్రయోజనాలకు వినియోగించిందని, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు ధరలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. ప్రజల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే గతంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోందని, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ సేవలు స్ఫూర్తి దాయకం..

**జిల్లా కలెక్టర్ అభినందనలు**





**కాకినాడ:మే18.అక్షర టైమ్స్:–** ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో కీలకంగా వ్యవహరించే పాత్రికేయులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ కార్యవర్గం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం కలెక్టరేట్ ఉద్యోగులు,వివిధ పనులపై వచ్చే ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డెంకాడ మోహన్, సీనియర్ పాత్రికేయులు దురాని,అంజిబాబు, కోశాధికారి చైతన్య, కార్యవర్గ సభ్యులు చిప్పి, మేడపాటి ఇమ్మానియల్, అకెళ్ళ శ్రీనివాస్,గుండు శ్రీను, రాయవరపు ప్రభాకరు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్ భజన సమస్యలపై కమిషనర్ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- కమిషనర్‌ను కలిసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

**- బోడుప్పల్- చెంగిచెర్ల ప్రాంత అభివృద్ధి అంశాలపై వినతిపత్రం అందజేత..**

**- సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కమిషనర్**





**ఉప్పల్,మే18.అక్షర టైమ్స్:–**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల, బోడుప్పల్ ప్రాంత సమస్యలపై మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మేడ్చల్ జిల్లా బీ–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డిని కలిశారు.ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కమిషనర్ తో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చెంగిచెర్ల,బోడుప్పల్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వీరన్న వర్ధంతి సభ సక్సెస్

## - పెన్ పహాడ్ ప్రజలకు, నాయకులకు శోభన్ బాబు కృతజ్ఞతలు



**పెన్ పహాడ్,మే18.అక్షర టైమ్స్:-**తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన అమరవీరుడు మారోజు వీరన్న వర్ధంతి స్మారక బహిరంగ సభ ఘనంగా విజయవంతమైంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ సభకు జనసందోహం భారీగా తరలివచ్చింది. ముఖ్యంగా పెన్ పహాడ్ మండలం నుండి పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళలు, యువత స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేశారు.ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా నాయకులు మామిడి శోభన్ బాబు గౌడ్ మాట్లాడుతూ.. సభకు తరలివచ్చి విజయవంతం చేసిన పెన్ పహాడ్ మండల ప్రజలందరికీ పేరుపేరునా చేతులెత్తి నమస్కరిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు ప్రకటించారు. నాయకుల సమన్వయం, కార్యకర్తల శ్రమ వల్లే ఈ సభ ఇంత పెద్ద ఎత్తున విజయవంతమైందని కొనియాడారు.బహిరంగ సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం మారోజు వీరన్న చేసిన పోరాటాలు ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. తీన్మార్ మల్లన్న గారి ఆశయాల సాధనలో, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని శోభన్ బాబు గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేశాం

## - మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా "మత్స్యకార సేవలో" పథకం ప్రారంభించనున్న సీఎం

## - తుమ్మలపెంట నుంచి ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రూ.20వేలు జమ చేయనున్న ముఖ్యమంత్రి

## - రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**కావలి,మే18.అక్షర టైమ్స్:-**ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా వుంటుందనే భరోసా కల్పిస్తూ మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరుజిల్లా తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ప్రారంభిస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం తుమ్మలపెంటలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి మంత్రి ఆనం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్‌సిక్స్ పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలుచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సముద్రంలో చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్న మంత్రి, గతంలో రూ.10వేలు ఇస్తున్న ఈ ఆర్థికసాయాన్ని రెట్టింపు చేసి రూ.20 వేలు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి సీఎం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30,796మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున మొత్తం రూ.261 కోట్ల నగదును సీఎం మత్స్యకారుల ఖాతాలకు జమచేయనున్నారు. జిల్లాలో 11,644మంది లబ్ధిదారులకు రూ.28 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యలు పాటిస్తూ బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# బోనకల్ తహసీల్దార్ కి,ఎస్సై కి వినతిపత్రం అందజేసిన బోనకల్ చింతకాని మెడికల్ అసోసియేషన్ సభ్యులు





**బోనకల్,మే18.అక్షర టైమ్స్:-**ఈనెల 20 న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా బోనకల్ తహసీల్దార్ కి,ఎస్సై కి బోనకల్ మండలమెడికల్ షాపుల యజమానులు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇ-ఫార్మసీల అక్రమ నిర్వహణ మరియు 28.08.2018 నాటి GSR 817(E) నోటిఫికేషన్ ఉపసంహరణ, పెద్ద కార్పొరేట్ల ద్వారా దోపిడీ ధరల నిర్ణయంఅక్రమ ఈ-ఫార్మసీల అనియంత్రిత పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం, స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పరిణామాలు చిన్న మరియు మధ్య తరహా కెమిస్ట్‌ల మనుగడకే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయన్నారు.ఇదే విషయం పై ఈనెల 20 న దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ షాపు ల అధ్యక్షులు గమిడి సైదులు శ్రీ సాయి మెడికల్ స్టోర్స్ రావినూతల, ట్రెజరర్ సుగ్గల వెంకట వీర బ్రహ్మాంజనేయులు లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ బోనకల్, బోనకల్ మండల యూనిట్ సభ్యులు గమిడి కొండలు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ రావినూతల, వెంకటేశ్వర రావు శ్రీ వెంకట సాయి మెడికల్ స్టోర్స్ జానకీపురం, షేక్ ఖాసీం సుల్తాన్ మెడికల్ స్టోర్స్ బోనకల్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం "సిండికేట్".. అక్రమాలకు అడ్డూఅదుపూ లేదు!

## - బెల్ట్ షాపుల బీభత్సం.. ఎక్సైజ్ శాఖ ఎక్కడ?

## - నెలవారీ మామూళ్లతో కళ్లు మూసుకున్న అబ్కారీ శాఖ.?

## - బెల్ట్ షాపులకి "అబ్కారి శాఖ" ఆశీర్వాదమా?

## - ఫోన్లో దొరకరు.. స్టేషన్లో ఉండరు

## - వార్తలు రాస్తే ఏమవుతుంది.? సిఐ ధీమా!






ఉమ్మడి ఖమ్మం జిల్లా,మే 18.అక్షర టైమ్స్:-బ్యూరో : భద్రాద్రి కొత్తగూడెం లో బెల్ట్ షాపుల దందా, సిండికేట్ వ్యవహారంలో స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారుల పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెలవారీగా అందుతున్న లక్షలాది రూపాయల మామూళ్లతో అబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) పూర్తిగా కళ్లు మూసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిండికేట్ వ్యాపారుల నుండి వస్తున్న నల్లధనం మామూళ్లలో సింహభాగం ఈ ఎక్సైజ్ అధికారిదేనని నమ్మదగిన సమాచారం. ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే దాదాపు పది రెట్లకు పైగా ఈ సిండికేట్ ద్వారానే అక్రమ ఆదాయాన్ని సంపాదిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే చర్చ జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది.

**వార్తలు రాస్తే ఏమవుతుంది? సిఐ ధీమా!**

మద్యం సిండికేట్ నిర్వహణ, బెల్ట్ షాపుల అక్రమ దందాపై పత్రికల్లో, మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ సదరు అబ్కారీ సిఐ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. "వార్తలు రాస్తే ఏమవుతుంది.. చూసుకుందాం" అనే ధీమాతో వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి, ఏకంగా ప్రభుత్వ మద్యం గోదాముల నుంచే నేరుగా బెల్ట్ షాపులకు బల్క్ లోడ్లు ఎలా సరఫరా అవుతున్నాయని వివరణ కోరేందుకు రిపోర్టర్లు ఫోన్ చేసినా కనీసం సమాధానం ఇవ్వని పరిస్థితి నెలకొంది.

**ఫోన్లో దొరకరు.. స్టేషన్లో ఉండరు.**

ప్రజా సమస్యలపై, అక్రమాలపై స్పందించాల్సిన సదరు ఎక్సైజ్ సిఐ అటు ఫోన్లలోనూ దొరకరు, ఇటు స్టేషన్‌లోనూ అందుబాటులో ఉండరని సమాచారం. తనకున్న ఆర్థిక బలం, అంగ బలం ,రాజకీయ అండదండలను చూసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారుల స్థాయిలో తనకు గట్టి పట్టు ఉందని, తనను ఎవరూ ఏమీ చేయలేరనే అహంకారంతోనే విలేకరుల ప్రశ్నలకు సైతం సమాధానం దాటవేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ప్రభుత్వ ఆదాయానికి గండి.. పెచ్చరిల్లుతున్న అక్రమాలుకేవలం వైన్ షాపులు, బార్లలో మాత్రమే విక్రయించాల్సిన మద్యాన్ని ఊరూరా ఉన్న కిరాణా దుకాణాలు, పాన్ డబ్బాలు, బెల్ట్ షాపులకు తరలిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే సిండికేట్ వ్యాపారులు ఎమ్మార్పీ కంటే అదనంగా రూ. 60 వరకు వసూలు చేస్తూ వినియోగదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. యువత, కూలీలు ఈ మత్తుకు బానిసలై కుటుంబాలను రోడ్డున పడేస్తుంటే, అక్రమ సంపాదనతో అధికారులు, వ్యాపారులు మాత్రం కార్లు, బంగళాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లకు పడగలెత్తుతున్నారు.

**ఉన్నతాధికారులు, ఏసీబీ స్పందించాలి.**

రాజకీయ బలం, అక్రమ సంపాదన చూసుకొని విర్రవీగుతున్న ఇలాంటి అధికారుల తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం స్థానిక తనిఖీలతో సరిపెట్టకుండా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ,ఏసీబీ (ACB) అధికారులు రంగంలోకి దిగి సదరు సిఐ అక్రమ ఆస్తులపై, సిండికేట్ మామూళ్లపై సమగ్ర విచారణ జరపాలని ప్రజా సంఘాలు, మహిళా శక్తి డిమాండ్ చేస్తోంది.

# సియం సభకు సర్వం సిద్ధం

## - ఏర్పాట్లను పరిశీలించిన పాలక, అధికార యంత్రాంగం





**కావలి,మే 18.అక్షర టైమ్స్:-**కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంట గ్రామంలో ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. "మత్స్యకార సేవలో " కార్యక్రమంలో సీఎం పాల్గొననున్న నేపథ్యంలో సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై అధికారులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గోపాలపురం ఎమ్మెల్యే మరియు నెల్లూరు జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు తుమ్మలపెంటలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. సభా వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ప్రాంతాలు, వీఐపీ గ్యాలరీ, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు భారీ ఎత్తున ప్రజలు, ముఖ్యంగా మత్స్యకార కుటుంబాలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తుమ్మలపెంటలో జరగనున్న "మత్స్యకార సేవలో " కార్యక్రమం మత్స్యకార కుటుంబాలకు పండుగ వంటిదని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకార సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారని చెప్పారు. గోపాలపురం ఎమ్మెల్యే, నెల్లూరు జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. సీఎం పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన

## - ఆర్డీవో కార్యాలయం ఏఓకి వినతి పత్రం సమర్పణ





**కావలి,మే18.అక్షర టైమ్స్:-**కావలి పట్టణంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనతో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని ఏవో కు డిమాండ్ పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, రవాణా వ్యయాలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు పెంచడం ప్రజలను మోసం చేసినట్టేనని విమర్శించారు. గత ప్రభుత్వంపై పెట్రో ధరల విషయంలో తీవ్ర విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ఇంధన ధరల పెంపు ప్రభావం సమాజంలోని ప్రతి వర్గంపై పడుతోందని నాయకులు పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నాయని, ఆటో, క్యాబ్, లారీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతింటోందని తెలిపారు. అలాగే బస్సు ఛార్జీలు, రవాణా వ్యయాలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ ఖర్చులు అదుపు తప్పుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, ఇంధనాలపై విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రైతులు, ఆటో కార్మికులు, రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక ఉపశమనం కల్పించాలని, సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపడతామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ కన్వీనర్ కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, కనుమర్లపూడి వెంకటనారాయణ, జంపని రాఘవులు, సన్నిబోయిన ప్రసాద్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, కనపర్తి రాజశేఖర్, నాయబ్ రసూల్, మద్దిబోయిన వీర రఘు, కుందుర్తి కామయ్య, సుమలత, సీతమ్మ, కళ్యాణి, నాగేశ్వరమ్మ, తదితర నియోజకవర్గం లోని పట్టణ మండల కన్వీనర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాలవ భారత్ జన్మదినం సందర్బంగా మానవత్వం చాటిన సేవా భారత్ ట్రస్ట్





**కాకినాడ,మే18.అక్షర టైమ్స్:-** కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జి. గంగారామ్ తెలిపారు. రాయదుర్గం పట్టణంలో సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మతిస్థిమితం లేని నిరాశ్రయులకు హెయిర్ కటింగ్ చేయించి, స్నానం చేయించి, నూతన వస్త్రాలు తొడిగించి మానవత్వాన్ని చాటారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జి. గంగారామ్ మాట్లాడుతూ., సమాజంలో సేవాభావం పెంపొందాలని, పుట్టినరోజులు వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. కాలవ భరత్ ప్రజాసేవ పట్ల చూపుతున్న ఆసక్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.సమాజంలో ఉన్న నిరుపేదలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలబడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుమార్,సేవా భారత్ ట్రస్ట్ సభ్యులు నాగరాజు,రామాంజి అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చల్లగా చూడమ్మా వనదుర్గమ్మ

## - బోనాలు తో గ్రామం మొత్తం ఊరేగింపు

## - ఆలయం వద్ద కుంకమ పూజ కోలాటం

## - శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయం వద్ద పండగా వాతావరణం





**పోలవరం జిల్లా, మే18.అక్షర టైమ్స్: -ప్రతినిధి ఎం.శ్రీనివాస్** :దేవీపట్నం మండలంలోని ఇందు కూరు ఊరు చివర ఉన్న శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ ఛైర్మన్ ఈపి సూరిబాబు ఆధ్వర్యంలో బోనాలు పండుగ కోలాటం ఘనంగా నిర్వహించారు. కోలాటం ఆడడానికి మల్లిశాల నుంచి వచ్చి సందండి చేశారు. తెల్లవారుజామున నుండి 30 మంది దంపతులు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద పండగా వాతావరణం నెలకొంది.అమ్మవారు ఆలయం నిర్మాణం చేసి 5 సంవత్సరాలు పూర్తి కావడంతో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ ఛైర్మన్ ఈపి సూరిబాబు పత్రిక ముఖంగా తెలియజేశారు.ఆలయ వద్దకు చుట్టూ పక్కల గ్రామాల భక్తులు వచ్చి శ్రీ వనదుర్గ అమ్మవారును భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

శ్రీ వనదుర్గ దుర్గమ్మ అమ్మవారు అంటే భక్తులకు నమ్మకం

ఇందుకూరు గ్రామ చివర ఉన్న శ్రీ వన దుర్గమ్మ అమ్మవారు అంటే భక్తులకు ఎంతో నమ్మకమని కోరిన కోరికలు తీర్చే తల్లిగా కలువు తీరిందని భక్తులు నమ్ముతారు.

అమ్మవారు ఆలయం వద్ద అన్న సంతర్పణ : మంగళవారం శ్రీ వనదుర్గ అమ్మవారు ఆలయం వద్ద ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చుట్టూ పక్కల భక్తులు వచ్చి స్వీకరించాలని ఆలయ ఛైర్మన్ ఈపి సూరిబాబు కోరారు.

# ఆళ్లపాడు గ్రామ అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు..

- రెండు సంవత్సరాల కాలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది
- గ్రామంలో కళకళలాడుతున్న వీధిలైట్లు
- డ్రైనేజీ లో ఉన్న మురికి నీటిని బయటికి పంపించేందుకు 40 బుర్రలు ఏర్పాటు
- కాంగ్రెస్ వార్డు మెంబర్లు తప్పుడు ఆరోపణలు సరికావు
- ఆళ్లపాడు గ్రామ అభివృద్దే నా లక్ష్యం గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు



**బోనకల్,మే18.అక్షర టైమ్స్:–** గ్రామపంచాయతీ పాలకవర్గంపై సర్పంచ్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు అసత్య ప్రచారాలు మానుకోవాలని సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ఖండించారు. మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరావు, మాట్లాడుతూ. గ్రామంలో కొత్త పాలకవర్గం ఏర్పడిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన వ్యక్తులు కొన్ని శక్తులు అడుగడుగునా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారు. శనివారం వార్త కథనంలో సోషల్ మీడియాలో వచ్చినటువంటి వార్తలు వాస్తవం కాదని బహిరంగ చర్చకు సిద్ధమని పంచాయతీ నిధులు దుర్వినియోగం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని సర్పంచ్ నాగేశ్వరావు, ఖండించారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో పాలకవర్గం లేక అభివృద్ధి కుంటుపడింది డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది పారిశుధ్య పనులు అసలే జరగలేదని మురికి కోపంగా ఉండేది అని వీధి దీపాలు లేక గ్రామం అంధకారంలో ఉండేది చెత్త బండికి డీజిల్ లేక తిప్పే పరిస్థితి కూడా లేదు ఆ లాంటి పరిస్థితుల్లో కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం కోసం 40 బుర్రలు తీసుకువచ్చి డ్రైనేజీ నీరు బయటకు పంపించేటట్లు గ్రామంలో వీధి దీపాలు మంచినీటి సమస్య 95% తీర్చడమైనది అట్లాగే గ్రామంలో ఉన్నటువంటి చేతిపంపు అన్నిటినీ బాగు చేయటం జరిగిందని చెత్త బండి కూడా అన్ని వార్డులో తిప్పుతున్నటువంటి పరిస్థితి అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ గ్రామంలోనే అలజల్లు సృష్టించాలని లేని సమస్యలు ఉన్నట్టుగా సోషల్ మీడియాలో పెడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారు వీటన్నిటిని గ్రామ సర్పంచ్ మీ ఆరోపణలు నిరాధారం అని ఖండిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నాడని తెలిపారు.కొందరు కావాలని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పెట్టి పంచాయతీ కార్యదర్శిని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది కార్యదర్శి వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి ఒక మెమోరాండం కూడా ఇవ్వటం జరిగిందని అదే రోజు పెన్షన్లకు సంబంధించి న ఫోటోలు కూడా తీశారని వారు కావాలని సోషల్ మీడియాలో పెట్టిన అన్ని కూడా అసత్య ఆరోపణలని సర్పంచ్ ఘాటుగా ఖండించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సైదమ్మ, వార్డు మెబర్లు, అల్లిక కబ్బయ్య, షేక్ రేష్మ ,షేక్ చంద్ ,సాహెబ్ కిరణ్ ,షేక్ శరిబ్ ,పూర్ణయ్య, సంగీత, బండి నాగేశవరరావు, పుల్లయ్య, పాల్గొన్నారు.

# నిరాడంబరంగా పేద చిన్నారుల నడుమ మున్సిపల్ కమీషనర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక

- పేద విద్యార్థులకు తీపి వంటకాలతో భోజన వసతి ఏర్పాట్లు చేసి స్వయంగా వడ్డించి అన్నదానం చేసిన మున్సిపల్ కమీషనర్ దంపతులు








**హిందూపురం,మే18.అక్షర టైమ్స్:–**హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు సోమవారం హిందూపురం మునిసిపల్ కమీషనర్ సుగుణమల్లికార్జున దంపతులు అన్నదానం చేయడం జరిగిందని నిర్వాహకులు కె.సాయికళ–కె.మాళప్ప దంపతులు పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న 28 వ సం.రం ఉచిత వేసవిబడి పేద విద్యార్థులకు తీపి వంటకాలతో భోజన వసతి ఏర్పాట్లు చేసి స్వయంగా వడ్డించి మున్సిపల్ కమీషనర్ సుగుణమల్లికార్జున దంపతులు అన్నదానం చేశారు. అంతకు ముందు కమీషనర్ దంపతులను పాఠశాల యాజమాన్యం సాయికళ – మాళప్ప దంపతులు, రాజ్యలక్ష్మి మోహన్, సింగర్ రాజు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు.తదుపరి కమిషనర్ మల్లికార్జున దంపతులు పేద చిన్నారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు.విద్యలో ముందుండాలని సూచించారు. చిన్నారుల నడుమ కాసేపు గడిపినందుకు ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులు కమీషనర్ దంపతులకు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే సాయికళ, కె.మాళప్ప, బి ఐ టి అధ్యాపకులు దయానంద్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, సంగీతం మాస్టర్ రాజు, డాన్స్ మాస్టర్ సాయి,సింగర్ గణేష్,కుమారి, మమత, గాయిత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత నేత గద్దె తిలక్






- తూర్పు శాసన సభ్యులు గద్దె రామ్మోహన్

**విజయవాడ/తూర్పు,మే18.అక్షర టైమ్స్:–** సర్వీసులో ఉన్నప్పుడు సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, జి.ఎస్.టి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడుగా, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధితో పాటుపడిన మహోన్నత నేత గద్దె తిలక్ అని విజయవాడ తూర్పు శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు.విజయవాడ కానూరులోని ఓ ఫంక్షన్ హాలులో దివంగత సెంట్రల్ జి.ఎస్.టి సూపరింటెండెంట్ గద్దె తిలక్ సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్. ఏ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ., అమూల్యమైన సేవలతో, అనితర సాధ్యమైన పనితీరుతో డిపార్ట్మెంట్ లో సుస్థిరమైన స్థానాన్ని పొందిన వ్యక్తి తిలక్ అని ప్రశంసించారు. సి బి ఐ సి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వివేకానంద మాట్లాడుతూ., ఉద్యోగులందరి శ్రేయస్సు కోసం పరితపించే అందరివాడు, అన్నీ రంగాలలో ప్రావీణ్యం ఉన్న అపర చాణక్యుడు తిలక్ అని కొనియాడారు. జి.ఎస్.టి విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఎం. నాగరాజు మాట్లాడుతూ., తిలక్ సారథ్యంలో ఉద్యోగుల సంఘం, పెన్షనర్ల సంఘం మరింత బలపడిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సొంత ఖర్చులతో ఢిల్లీ వెళ్ళేవారన్నారు. తొలుత తిలక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు తిలక్ చేసిన సేవలు ప్రస్తుతించారు. కార్యక్రమంలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ నందిపాటి శ్రీనివాస్, విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్లు భువనేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నగేష్ బాబు, రంగారావు, ఆర్.వి. ఎల్ నరసింహారావు, విల్సన్ బాబు, శివప్రసాదరావు, అజీమ్, సురేష్ సూపరింటెండెంట్లు మురళీ, కిషోర్, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, గుమ్మడి సీతారామయ్య, భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు మరియు ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని క్రమబద్ధీకరించాలి



## ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రహ్లాద రెడ్డి

**తిరుపతి,మే18.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు మరియు ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని క్రమబద్ధీకరించాలని ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రహ్లాద రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విద్యా వ్యవస్థను నిలబెట్టడంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ అనేక మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పదేళ్లకు పైగా సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్కువ వేతనాలతోనూ, అనిశ్చిత పరిస్థితుల్లోనూ వారు విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. విశ్వవిద్యాలయాల్లో బోధన, పరిశోధన, అకడమిక్ కార్యకలాపాలు నిరంతరంగా కొనసాగడంలో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ ప్రధాన ఆధారంగా మారిందని ఆయన అన్నారు. అనుభవం కలిగిన ఈ అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడటమే కాకుండా యువతలో ఉద్యోగ భద్రతపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి సేవా కాలం, అర్హతలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని రెగ్యులరైజ్ చేయాలని డాక్టర్ ప్రహ్లాద రెడ్డి విజ్ఞప్తి చేశారు. విద్యా రంగ బలోపేతానికి ఇది కీలక నిర్ణయమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్ పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ



**కబురు న్యూస్, డిసెంబర్ 23 :** భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

# బాగా అతిగా ఆహారం తిన్నారా ఇలా చేస్తే సులభంగా జీర్ణమవుతుంది



**కబురు న్యూస్, ఆరోగ్యం, డిసెంబర్ 23** :పండుగలు లేదా ఇతర శుభ కార్యాల సమయంలో, బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు కాస్త ఆహారాన్ని ఎక్కువగానే తింటుంటారు. దీంతో పొట్ట చాలా హెవీ అవుతుంది. ఇది సహజమే అయితే ఇలా తిన్నప్పుడు తిన్న ఆహారం జీర్ణం అయ్యేందుకు కాస్త సమయం ఎక్కువగానే పడుతుంది. బాగా హెవీగా మీల్స్ చేసినప్పుడు ఆయాసం కూడా వస్తుంది. అయితే ఇలాంటి సందర్భాల్లో పలు చిట్కాలను పాటించడం వల్ల మీ జీర్ణశక్తిని పెంచుకోవచ్చు. దీంతో తిన్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది.

**వాకింగ్ చేయాలి..**

బాగా అతిగా ఆహారం తీసుకున్న తరువాత 10 నిమిషాలు గ్యాప్ ఇచ్చి నెమ్మదిగా కాసేపు వాకింగ్ చేయాలి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం పోతుంది. గ్యాస్, అసిడిటీ రావు. అజీర్తి ఉండదు. ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు ఈ వాకింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని ఎప్పుడంటే అప్పుడు చేయవచ్చు. కానీ మరీ వేగంగా నడవకూడదు. ఒక మోస్తరు నడక చాలు. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

**గోరు వెచ్చని నీరు..**

బాగా అతిగా భోజనం చేసిన అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే హెర్బల్ టీ లను కూడా తాగవచ్చు. ముఖ్యంగా అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతో గ్యాస్ కూడా ఉండదు. ఇక చాలా మంది అతిగా ఆహారం తినప్పుడు శీతల పానీయాలను సేవిస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. చల్లని పానీయాల వల్ల జీర్ణక్రియ మరింత ఆలస్యం అవుతుంది. దీంతో గ్యాస్ సమస్యలు వస్తాయి. కనుక అతిగా ఆహారం తింటే వేడి పానీయాలనే తాగాల్సి ఉంటుంది.


**మైండ్ రిలాక్స్..**

ఎక్కువ ఆహారం తిన్నప్పుడు సహజంగానే మనం టెన్షన్‌కు గురవుతాం. దీని వల్ల కూడా జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. దీంతో గ్యాస్ వస్తుంది. అలాంటప్పుడు మైండ్‌ను రిలాక్స్‌డ్‌గా ఉంచుకోవాలి. ఒత్తిడి లేకుండా ధ్యానం చేయాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. ఫలితంగా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. భోజనం చేసిన అనంతరం కొన్ని సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. సోంపు గింజలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అజీర్తి నుంచి బయట పడేలా చేస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లకిలా పడుకోవడం..**

అతిగా ఆహారం తిన్న తరువాత కొందరు ఆయాసం తట్టుకోలేక బెడ్‌పై వెల్లకిలా పడుకుంటారు. ఇలా అసలు చేయకూడదు. ఇలా చేయడం వల్ల గ్యాస్ పైకి వస్తుంది. దీంతో సమస్యలు మరింత పెరుగుతాయి. కనుక బాగా ఆహారం తిన్నాక వీలున్నంత సేపు కూర్చుని ఉండాలి. లేదా వాకింగ్ చేయాలి. దీంతో జీర్ణ సమస్యలు ఏర్పడకుండా చూసుకోవచ్చు. భోజనం చేసిన అనంతరం వేసే యోగాసనం ఒకటి ఉంది. అదే వజ్రాసనం. దీన్ని భోజనం చేశాక వేయవచ్చు. ఈ ఆసనాన్ని వేయడం వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా అయితే మీ జీర్ణవ్యవస్థ పని అయిపోయినట్లే



**కబురు న్యూస్, ఆరోగ్యం, డిసెంబర్ 23 :** చాలా మందికి జీర్ణ సమస్యలు అయితే వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. మనం పాటించే జీవన విధానంతోపాటు తీసుకునే ఆహారం, ఇతర అంశాలు కూడా మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అయితే కొన్ని రకాల అలవాట్ల వల్ల మాత్రం మన జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. వాటిని పాటించడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మంచి అలవాట్లో జీర్ణవ్యవస్థ ఆరోగ్యం బాగుపడుతుంది. కానీ చెడు అలవాట్లు ఉంటే మాత్రం జీర్ణ వ్యవస్థ పని అయిపోయినట్లే అని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు గనక మీకు ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోండి.

**సమయానికి భోజనం చేయాలి..**

రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి 3 పూటలా ఒకే సమయానికి భోజనం చేయాలి. అది కూడా త్వరగా భోజనం చేయాలి. రోజూ ఇష్టం వచ్చిన సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు గాడి తప్పుతుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, కడుపు నొప్పి వస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. కనుక రోజూ ఒకే సమయానికి, అది కూడా త్వరగా తినడం అలవాటు చేసుకోండి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక రోజూ ఆరోగ్యకరమైన ఆహారాలనే తినండి. చాలా మంది జంక్ ఫుడ్, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. వీటి వల్ల కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక ఈ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

**నిద్ర..**

చాలా మంది అన్ని అలవాట్లను సరిగ్గానే పాటిస్తుంటారు. కానీ నిద్ర విషయంలో మాత్రం తప్పు చేస్తుంటారు. రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోతుంటారు. ఉదయం కూడా నిద్ర ఆలస్యంగా లేస్తుంటారు. ఇలా జరుగుతుండడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. అజీర్తి సమస్య వస్తుంది. అలాగే జీవ గడియారం సక్రమంగా ఉండదు. కనుక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే త్వరగా నిద్రపోయి త్వరగా నిద్రలేవాలి. అలాగే అతిగా కూడా నిద్రించకూడదు. రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఆహారం మానేయడం..**

కొందరు ఆహారాలను సరిగ్గా తీసుకోరు. ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి భోజనం మానేస్తుంటారు. లేదా ఆలస్యంగా తింటుంటారు. అస్తవ్యస్తమైన ఆహార నియమాలను కలిగి ఉంటారు. ఇలా కలిగి ఉండడం కూడా మంచిది కాదు. దీంతో కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక సమయానికి భోజనం చేయాలి. అలాగే భోజనం మానేయకూడదు. దీని వల్ల బరువు పెరుగుతారు తప్ప తగ్గరు. బరువు పెరుగుతామన్న భయం ఉంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి బరువును తగ్గించేందుకు సహాయం చేస్తాయి.

**బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరి..**

చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను మానేసి నేరుగా మధ్యాహ్నం లంచ్ చేస్తుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేసే వారు రోజులో మిగిలిన సమయంలో భోజనం అధికంగా తింటారని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను ఎక్కువగానే తీసుకోవాలి. అందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటే మంచిది. ఇక మధ్యాహ్నం ఒక మోస్తరుగా భోజనం చేయాలి. రాత్రి ఎంత తక్కువ తింటే అంత మంచిది. అంతే కానీ ఏ పూట కూడా భోజనం మానేయకూడదు. ఇది జీర్ణ సమస్యలను కలగజేస్తుంది. జీర్ణ వ్యవస్థకు చేటు చేస్తుంది. ఇలా కొన్ని అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్



**గిద్దలూరు,మే 18.అక్షర టైమ్స్:–** గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని తెల్లవారు జామున అయిదు గంటలకు ధర్నా నిర్వహించారు. పెట్రోల్, డీజిల్ ఈ మధ్య పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి బాబు, పి పాపయ్య పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్య ప్రజలపై, ముఖ్యంగా కార్మిక వర్గంపై తీవ్ర భారం పడుతోందని సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను క్రమబద్ధీకరించాలని పదే పదే చెప్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకుండా నిర్ణయాలు తీసుకోవడం దారుణమని అన్నారు. ఈ ధర్నాలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి రవి, వి ఏసుబాబు, పి కన్నయ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతివారం మీ వీధికొస్తా - మీ సమస్య తెలుసుకుంటా.....

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తా !



### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దర్శి,మే18.అక్షర టైమ్స్:–** తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఇంటింటికి వెళ్లి బాగున్నారా అంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. అవ్వ ఆరోగ్యం ఎలా ఉంది, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకటో తారీకు అందుతుందా, మీ ఇంటికి పెన్షన్ తెచ్చిస్తున్నారా, కాలవలు పూడికలు తీస్తున్నారా, కరెంటు ఉంటుందా? తాగునీరు అందుతుండా ఇలా సమస్యలు గురించి ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. తక్షణమే వారి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మున్సిపల్, రెవెన్యూ అధికారులతో డాక్టర్ లక్ష్మీ మాట్లాడి పరిష్కారం చూపారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ తో ఆపరేషన్ చేయించుకున్న ఒక పెద్దాయనను డాక్టర్ లక్ష్మీ ఆప్యాయంగా పలకరించారు. మహిళల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. కరెంటు కోతపై సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎస్సీ కాలనీలో కరెంటు కోత ఉండకూడదని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలా ఇంటింటికి వెళ్లి చంద్రన్న పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మన రెండేళ్ళ కూటమిపాలనలో ప్రతి అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరాలని లక్ష్యంతో మీ సేవకురాలుగా మీ ఇంటికి వచ్చానని మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించాలని, దీవించాలని కోరారు. మరోసారి తల్లికి వందనం రైతు భరోసా నిధులు త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని , కొత్త పెన్షన్లు కూడా జూన్ నెలలో మంజూరు అవుతాయని అందరి అవసరాలు తీర్చే లక్ష్యంగా మనం ముందుకు వెళుతున్నామని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా ప్రజలకు భరోసానిస్తూ నేను మీకు అండగా ఉంటాను మన ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని ఆమె కోరారు. డాక్టర్ లక్ష్మీ తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమిషనర్ అర్జున్ రావు, మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, వార్డ్ కౌన్సిలర్లు ఇత్తడి సునీత – దినకర్, నక్క రంగా, పసుపులేటి దత్తాత్రేయ, వి.సి.రెడ్డి, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, రాజ ఎస్ సి సోదరులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై వైఎస్సార్సీపీ భారీ నిరసన ర్యాలీ









**దర్శి,మే18.అక్షర టైమ్స్:–** పెట్రోల్ డీజిల్ ధరలు పెంపునకు నిరసనగా దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పొదిలీ రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించగా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ధరల పెంపుకు నిరసనగా ఆటోకి తాళ్ళు కట్టి లాగారు అనంతరం కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. సామాన్యుడు బతకడం కష్టంగా మారిందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పేదోడికి అందుబాటులో లేవని ఇరాన్, అమెరికా యుద్ధం సాకుగా చూపి లీటర్‌కు 3 పెంచారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇద్దరూ ధరలు పెంచబోమని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేశారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట మర్చిపోయారా అని విమర్శించారు. మంత్రి లోకేష్ పాత ప్రసంగాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టి 6 లక్షల వృద్ధాప్య పింఛన్లను కట్ చేశారు. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఒక్క పింఛన్ కూడా కొత్తగా మంజూరు చేయలేదని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పల్లెనిద్రలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కలెక్టర్ పి. రాజాబాబు



**ఒంగోలు,మే18.అక్షర టైమ్స్:–** పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఐదు గ్రామాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి సంబంధిత అధికారులతో సోమవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చిన అర్జీలలో ఆర్థిక సంబంధమైనవి, ఆర్థికేతరమైనవిగా వేరుచేసి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఆర్థిక సంబంధమైన సమస్యలు అయితే తగిన ప్రతిపాదనలు రూపొందించి తన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బడ్జెట్ తో సంబంధంలేని పనులు అయితే తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. సిమెంట్ రోడ్లు వంటి నిర్మాణ సంబంధమైన సమస్యలను ప్రజలు ప్రస్తావిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయింపులు వచ్చినప్పుడు వీటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శాఖా పరంగా స్పష్టమైన నిధులు లేనప్పుడు అనుబంధ శాఖల ద్వారా సమన్వయం చేసుకొని పరిష్కరించదగ్గ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ' అన్నదాత – సుఖీభవ ' వంటి పథకాలలో ఆర్థిక ప్రయోజనం పొందటంలో రైతులకు ఏమైనా భూ సంబంధమైన సమస్యలు ఉంటే వ్యవసాయ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పల్లెనిద్ర రోజున మండలంలోని అన్ని గ్రామాలకు వివిధ శాఖల జిల్లా అధికారులు పర్యటన నిమిత్తం వెళ్లినప్పుడు కేవలం సొంత శాఖలకు సంబంధించిన సమస్యలే కాకుండా గ్రామంలోని ఇతర సమస్యలను కూడా తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గస్థాయి ' మీకోసం ' కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఆ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఈ కార్యక్రమాలు పూర్తయ్యే నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీధర్ రెడ్డి, పల్లెనిద్ర కార్యక్రమ నోడల్ ఆఫీసర్ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే పాలన

## ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు,మే18.అక్షర టైమ్స్:–** మార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" " ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి తెలిపారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే వెంటనే కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా మిగిలిన సమస్యలను త్వరగా పూర్తి చేయాలి అని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల, పట్టణపార్టీ అధ్యక్షులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు పొందాలంటే ...ఆంగ్ల బాష తప్పని సరి

## ఎఫర్ట్ లెస్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీ ట్రైనర్ మల్లాపురం . సాగర్



**గిద్దలూరు,మే18.అక్షర టైమ్స్:–** ఈ వేసవి సెలవు లలో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లను సద్వినియోగం చేసుకోవాలని ఎఫర్ట్ లెస్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీ ట్రైనర్ మల్లాపురం. సాగర్ తెలిపారు. చాలా మంది గ్రాడ్యుయేట్స్ ఇంగ్లీష్ మాట్లాడలేక పోవడం వలన ఉద్యోగాలు పొంద లేకపోతున్నారు అని, ఈ పోటీ ప్రపంచం లో ఆగ్లం మాటలాడటం తప్పని సరి అయింది అని, చాలా మంది విద్యార్థులు అకడమిక్ లో బాగా చదివి మార్కులు తెచ్చుకుంటున్నా ఇంగ్లీష్ మాటలాడటంలో విఫలం అవుతున్నారు అని, దీని కారణంగా ఉద్యోగాలు తెచ్చు కోలేక నిరుద్యగులుగా మిగిలి పోతున్నారు అని ఇంగ్లీష్ ని సులభంఅయిన రీతి లో భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడే విధంగా క్లాస్ లు నిర్వహిస్తున్నట్టు, జూన్ 10 వ తేదీ వరకు క్లాస్ లు ఆన్ లైన్ లో మరియు ఆఫ్ లైనులో నిర్వహిస్తాము అని, ఆ తరువాత జులై నుంచి ప్రతి రోజు ఆన్లైన్ లో క్లాస్ లో బోధిస్తాము అని విద్యార్థులు, ఉద్యోగులు, అన్ని వయసుల వారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలి అని, వివరాలకు 9000448492 నెంబర్ ని సంప్రదించాలి అని తెలిపారు.

# ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం








**ఒంగోలు,మే18.అక్షర టైమ్స్:–** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. జిల్లాలో పప్పు దినుసుల ఉత్పత్తిని పెంచేందుకు ' ఆత్మ నిర్భర భారత్ మిషన్ ' కింద తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పథకం ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. దేశంలో పప్పు దినుసుల ఉత్పత్తిని పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది అక్టోబర్ 11వ తేదీన ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 2026-27 వ్యవసాయ సీజన్ నుంచి 2030-31 సీజన్ వరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పప్పుదినుసుల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విత్తనాల పంపిణీ, పప్పు దినుసుల కొనుగోలుకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో పప్పు ధాన్యాల సాగును పెంచేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలన్నారు. ఇప్పటికే సాగు చేస్తున్న ప్రాంతాలలో కూడా దిగుబడి తీరును పరిశీలించి మరింత వచ్చేలా చూడాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీల గురించి రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆత్మ పిడి రత్న మంజుల, జడ్పీ సీఈవో చిరంజీవి, నాబార్డ్ డీ.డీ.ఎం. రవికుమార్, ఎల్.డి.ఎం. రమేష్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఇక వీసా టెన్షన్ లేదు! ఫ్రాన్స్ మీదుగా వెళ్లే భారతీయులకు అదిరిపోయే గుడ్ న్యూస్




భారతీయ ప్రయాణికులకు ఫ్రాన్స్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై ఫ్రాన్స్ విమానాశ్రయాల మీదుగా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులకు ట్రాన్సిట్ వీసా అవసరం లేదు. ముఖ్యంగా పారిస్ మీదుగా అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిచ్చే అంశం. దీనివల్ల ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, వీసా టెన్షన్ కూడా తప్పుతుంది. విదేశాలకు వెళ్లే భారతీయులకు ఇదొక గొప్ప అవకాశమని చెప్పవచ్చు. ఈ వెసులుబాటు కేవలం 'ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా' కలిగిన భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లకు మాత్రమే వర్తిస్తుంది. అయితే, ఒక ముఖ్యమైన కండిషన్ ఉంది. ప్రయాణికులు తమ లేఓవర్ సమయంలో విమానాశ్రయంలోని ఇంటర్నేషనల్ జోన్‌లోనే ఉండాలి. 2026 సమ్మర్ సీజన్ రద్దీకి ముందే ఈ మార్పు రావడం విశేషం. విదేశీ ప్రయాణం ప్లాన్ చేసుకునే వారు ఈ 'ఎయిర్‌సైడ్-ఓన్లీ' నిబంధన గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఫ్రాన్స్ ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా మినహాయింపు నిబంధనలు ఇవే.. విమానాశ్రయం దాటి బయటకు వెళ్లని వారికి మాత్రమే ఈ వీసా మినహాయింపు వర్తిస్తుంది. తదుపరి విమానం ఎక్కే వరకు మీరు కేటాయించిన ట్రాన్సిట్ ఏరియాలోనే ఉండాలి. ఒకవేళ మీరు నగరాన్ని సందర్శించాలనుకుంటే మాత్రం ఖచ్చితంగా స్టాండర్డ్ 'షెంజెన్ వీసా' తీసుకోవాల్సిందే. అలాగే, మీ లగేజీ నేరుగా మీ చివరి డెస్టినేషన్‌కు వెళ్లేలా ముందే చూసుకోవాలి. సందర్భం అవసరమైన వీసా తక్కువ సమయం (ఎయిర్‌సైడ్) వీసా అవసరం లేదు నగర సందర్శన (ల్యాండ్‌సైడ్) షెంజెన్ వీసా తప్పనిసరి టెర్మినల్ మార్పు (ఎగ్జిట్) షెంజెన్ వీసా తప్పనిసరి ప్రయాణికుల డాక్యుమెంట్లను తనిఖీ చేసేందుకు ఎయిర్‌లైన్స్ కఠినమైన నిబంధనలు అమలు చేస్తాయి. ప్రయాణికులు తమ వెంట చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, కన్ఫర్మ్ అయిన టికెట్ ఉంచుకోవాలి. అలాగే, మీరు వెళ్లే దేశానికి సంబంధించిన వీసా కూడా మీ దగ్గర ఉండాలి. విమానం ఎక్కే ముందే ఈ వివరాలన్నీ సరిచూసుకోవడం వల్ల చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తవు. ఈ పొరపాట్లు అస్సలు చేయకండి! కొందరు ప్రయాణికులు ఒక ఎయిర్‌పోర్ట్ నుంచి మరో ఎయిర్‌పోర్ట్‌కు మారేలా ఫ్లైట్స్ బుక్ చేసుకుంటారు. ఇలాంటి సందర్భాల్లో మీరు సెక్యూరిటీ జోన్ దాటి బయటకు రావాల్సి ఉంటుంది. అప్పుడు ఈ కొత్త వీసా మినహాయింపు మీకు వర్తించదు. కాబట్టి, మీ ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ఒకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఉండేలా మీ ప్రయాణ ప్రణాళికను సరిచూసుకోండి. ఈ కొత్త పాలసీ వల్ల పశ్చిమ దేశాలకు వెళ్లే భారతీయులకు పారిస్ ఇప్పుడు బెస్ట్ ఆప్షన్‌గా మారింది. రద్దీ సమయాల్లో కూడా తక్కువ ఖర్చుతో, వేగంగా ప్రయాణించే అవకాశం దక్కుతుంది. పేపర్ వర్క్, వీసా కష్టాలు లేకుండా హాయిగా ప్రయాణించవచ్చు. అయితే, ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్స్ నిబంధనలను ఒకసారి చెక్ చేసుకోవడం ఎప్పుడూ మంచిది.

# ఒకప్పుడు మ్యాగీ తింటూ గడిపాడు!





నేడు నెలకు రూ. 3.5 లక్షల సంపాదిస్తున్నాడు!

ప్రస్తుతం కార్పొరేట్ ప్రపంచంలో ఎక్కడ చూసినా లేఆఫ్స్ వార్తలే వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితి. ఇలాంటి సమయంలో అందరూ 'స్టేబుల్' జాబ్ కోసం వెతుకుతుంటే, ఒక యువకుడు మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఆలోచించి అద్భుత విజయాన్ని అందుకున్నాడు. ఇది బెంగళూరుకు చెందిన టెక్యాస్ టెక్నాలజీస్ ఫౌండర్ ఇమాన్యుయెల్ జాన్ సక్సెస్ స్టోరీ ఇది కేవలం సక్సెస్ స్టోరీ మాత్రమే కాదు, కెరీర్ ప్రారంభంలో రిస్క్ ఎలా చేయాలో నేర్పే ఒక పాఠం.సుఖం కంటే నేర్చుకోవడమే మిన్న!కెరీర్ మొదట్లో ఎవరికైనా నెలకు రూ. 25,000 జీతం అంటే మంచి ఆఫర్ కిందే లెక్క. కానీ, ఈ యువకుడు ఆ ఆఫర్‌ను ధైర్యంగా తిరస్కరించాడు. కారణం? అక్కడ పని నేర్చుకునే అవకాశం తక్కువని భావించడమే. కేవలం రూ. 10,000 వచ్చే ఇంటర్న్‌షిప్‌ను ఎంచుకున్నాడు. ఆ తక్కువ డబ్బుతో బెంగళూరు లాంటి నగరంలో ఉండటం అంటే మామూలు విషయం కాదు. ఒక చిన్న రూమ్‌లో ఉంటూ, చాలా రోజులు కేవలం మ్యాగీ తింటూ ఆకలి తీర్చుకున్నాడు. కానీ, ఆ కష్టం వెనుక ఉన్నది 'లెర్నింగ్' మీద ఉన్న తపన మాత్రమే.లేఆఫ్స్ కాలంలో స్కిల్స్ - అసలైన ఆయుధంచాలామంది ఉద్యోగులు జీతం పెరుగుదల కోసం చూస్తారు తప్ప, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో వెనుకబడతారు. కానీ, ఈ ఫౌండర్ మాత్రం ట్రెండింగ్‌లో ఉన్న టెక్నాలజీలపై పట్టు సాధించాడు. స్టార్టప్ వాతావరణంలో పనిచేస్తూ ఒకేసారి మల్టిపుల్ రోల్స్ ఎలా హ్యాండిల్ చేయాలో నేర్చుకున్నాడు. ఈ క్రమంలోనే బ్లాక్‌చైన్ టెక్నాలజీ వంటి రంగాల్లోకి అడుగుపెట్టి, తన ఆదాయాన్ని నెలకు రూ. 3.5 లక్షలకు పెంచుకోగలిగాడు. కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తున్నప్పుడు, కేవలం స్కిల్స్ ఉన్నవారికి మాత్రమే డిమాండ్ ఉంటుందని ఆయన నిరూపించాడు.సొంత సామ్రాజ్యం దిశగా..ఒక స్థాయికి చేరుకున్నాక, తను నేర్చుకున్న పాఠాలతో సొంత కంపెనీని ప్రారంభించాడు. తన ప్రయాణంలో ఎదురైన ఓటములను, తప్పులను కూడా సోషల్ మీడియాలో ఓపెన్‌గా పంచుకోవడంతో నెటిజన్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా కెరీర్ గందరగోళంలో ఉన్న యువతకు ఆయన సలహాలు బాగా ఉపయోగపడుతున్నాయి.ఆయన ప్రయాణం నేర్పే పాఠాలు..నేర్చుకోవడానికే ప్రాధాన్యత: కెరీర్ మొదట్లో జీతం కంటే పని నేర్చుకోవడం మీద దృష్టి పెట్టాలి.స్కిల్ బిల్డింగ్: ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ కంటే స్కిల్స్ పెంచుకోవడం వల్ల భవిష్యత్తులో అది కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో ఎక్కువ లాభాన్ని ఇస్తుంది.రిస్క్ చేయక తప్పదు: సేఫ్ జోన్‌లో ఉంటే ఎదుగుదల తక్కువగా ఉంటుంది; కాలిక్యులేటెడ్ రిస్క్ తీసుకోవడం అవసరం.తక్కువలో జీవించడం: లక్ష్యం కోసం కొన్ని రోజులు అసౌకర్యాన్ని భరించినా తప్పు లేదు.మొత్తంగా చూస్తే.. నేటి మార్కెట్ పరిస్థితుల్లో ఏ ఉద్యోగమూ వంద శాతం గ్యారెంటీ కాదు. పెద్ద పెద్ద కంపెనీలు సైతం లేఆఫ్స్ పేరుతో ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో మనం నేర్చుకున్న విద్య, సంపాదించిన నైపుణ్యమే మనల్ని కాపాడతాయి. ఈ బెంగళూరు ఫౌండర్ సక్సెస్ స్టోరీ మనకు చెప్పేది ఒక్కటే.. మనం చేసే పనిలో ప్రావీణ్యం ఉంటే, ఈరోజు మ్యాగీ తిన్నా రేపు లక్షల ఆదాయం సంపాదించడం అసాధ్యమేమీ కాదు!

# 12 ఏళ్లు దాటితే ఇల్లు అద్దెదారుడికి సొంతం అవుతుందా

## కొత్త రూల్స్ ఏం చెప్తున్నాయి

సాధారణంగా ఇల్లు లేదా షాపును అద్దెకు ఇచ్చే యజమానులకు ఒక చిన్న భయం ఎప్పుడూ ఉంటుంది. అదేమిటంటే.. "అద్దెకు ఉన్నవారు ఎక్కువ కాలం ఉండిపోతే, ఆ ఆస్తిని వాళ్లే సొంతం చేసుకుంటారా?" అని. ముఖ్యంగా పదేళ్లు, ఇరవై ఏళ్లుగా ఒకే అద్దెదారుడు కొనసాగుతుంటే ఈ భయం సహజం. అయితే భారత దేశంలోని రెంట్ రూల్స్ , సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, అద్దెదారుడు కేవలం ఎక్కువ కాలం ఉన్నంత మాత్రాన ఆస్తిపై యాజమాన్య హక్కులను పొందలేరు.సుప్రీంకోర్టు ఏమని చెప్పిందిగత ఏడాది 'జ్యోతి శర్మ జం విష్ణు గోయల్' కేసులో సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. చెల్లుబాటు అయ్యే 'రెంట్ అగ్రిమెంట్' ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన ఏ అద్దెదారుడైనా, ఆ తర్వాత యజమాని హక్కులను ప్రశ్నించలేరని కోర్టు స్పష్టం చేసింది. 1953 నుంచి ఒక షాపులో అద్దెకు ఉండి, 2000 నుంచి అద్దె చెల్లించడం మానేసినప్పటికీ, వారు ఆస్తిపై హక్కు కోరలేరని.. వెంటనే ఖాళీ చేయాలని కోర్టు ఆదేశించింది. అద్దె చెల్లించడం అనేది అద్దెదారు , యజమాని మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టం చేస్తుంది కాబట్టి, ఆస్తిపై హక్కు పొందే అవకాశం ఉండదు.అడ్వర్స్ పొసెషన్ అంటే ఏమిటిచట్టంలో 12 ఏళ్ల నిబంధన ఒకటి ఉంది. దీనినే 'అడ్వర్స్ పొసెషన్' అంటారు. అంటే, ఎటువంటి అగ్రిమెంట్ లేకుండా, యజమాని అభ్యంతరం చెప్పకుండా, ఒక వ్యక్తి నిరంతరాయంగా 12 ఏళ్ల పాటు ఒక ఆస్తిని తన ఆధీనంలో ఉంచుకుంటే.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వారు హక్కులు కోరవచ్చు. అయితే, అద్దెకు ఉండేవారికి ఇది వర్తించదు. ఎందుకంటే వారు యజమాని అనుమతితో ఇంట్లోకి వస్తారు. కానీ, అగ్రిమెంట్ గడువు ముగిసినా దాన్ని రిన్యూవల్ చేయకుండా, యజమాని అద్దె తీసుకోకుండా 12 ఏళ్లు వదిలేస్తే మాత్రం న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంటుంది.యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలుమీ ఆస్తిని రక్షించుకోవడానికి , రెంట్ రూల్స్ ప్రకారం సురక్షితంగా ఉండటానికి న్యాయ నిపుణులు ఈ క్రింది సూచనలు చేస్తున్నారు..రెగ్యులర్ అగ్రిమెంట్: అద్దె ఒప్పందాన్ని నిర్ణీత కాలానికి మాత్రమే చేసుకోవాలి. గడువు ముగియగానే మళ్ళీ రిన్యూవల్ చేయాలి.రిజిస్ట్రేషన్: దీర్ఘకాలం పాటు అద్దెకు ఇస్తున్నట్లయితే, ఆ అగ్రిమెంట్‌ను రిజిస్టర్ చేయడం ఉత్తమం. దీనివల్ల నిబంధనలు క్లియర్‌గా ఉంటాయి.వరుసగా ఉండనివ్వకండి: 12 ఏళ్ల లోపు కనీసం ఒక్కసారైనా అగ్రిమెంట్ రిన్యూవల్ చేసినా, అద్దెదారుడికి అడ్వర్స్ పొసెషన్ కింద హక్కులు రావు.అద్దె రశీదులు: అద్దెను ఆన్‌లైన్ లేదా చెక్ రూపంలో తీసుకోవడం వల్ల, వారు అద్దెదారులే అని నిరూపించడానికి బలమైన సాక్ష్యం లభిస్తుంది.భారత చట్టాలు యజమాని హక్కులకు రక్షణ కల్పిస్తాయి. అద్దెదారు ఎన్ని దశాబ్దాలు ఉన్నా యజమాని పర్మిషన్ తో ఉన్నంత కాలం ఆస్తి యజమానిదే ఉంటుంది. అయితే, గాలికి వదిలేయకుండా పత్రాలన్నీ సరిగ్గా ఉంచుకోవడం యజమాని బాధ్యత. కేవలం ఒక చెల్లుబాటు అయ్యే అగ్రిమెంట్ మిమ్మల్ని కోర్టుల చుట్టూ తిరగకుండా కాపాడుతుంది. కాబట్టి, రెంట్ రూల్స్ పాటిస్తూ మీ ఆస్తిని సురక్షితంగా ఉంచుకోండి.




# ఫాస్టాగ్ వాడుతున్నారా




భారతదేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారాన్ని అందించింది. ఏప్రిల్ 1, 2026 నుండి దేశంలోని అన్ని టోల్ ప్లాజాలు పూర్తిగా డిజిటల్ మయం కానున్నాయి. అంటే, ఇకపై టోల్ గేట్ల వద్ద నగదు రూపంలో ఫీజు చెల్లించే సదుపాయం ఉండదు. కేవలం ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా టోల్ వసూలు ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి , పారదర్శకతను పెంచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు గంటల తరబడి క్యూలో నిలబడటం వల్ల ఇంధనం వృథా అవ్వడమే కాకుండా, కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ కొత్త డిజిటల్ సిస్టమ్ వల్ల వాహనాలు త్వరగా టోల్ గేట్లను దాటే అవకాశం ఉంటుంది, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.నగదు లేకపోతే పరిస్థితి ఏంటి ఇప్పటివరకు టోల్ ప్లాజాల వద్ద కనీసం ఒక 'క్యాష్ లేన్' అందుబాటులో ఉండేది. కానీ ఏప్రిల్ 1 నుండి ఆ లేన్‌ను కూడా తొలగించనున్నారు. ఒకవేళ మీ వాహనానికి ఫాస్టాగ్ లేకపోయినా లేదా అందులో బ్యాలెన్స్ లేకపోయినా, మీరు అక్కడ ఉన్న౨= కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా వెంటనే పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల యూపీఐ పేమెంట్స్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. అటువంటి సమయాల్లో వాహనదారులకు జరిమానా విధించడమే కాకుండా, టోల్ దాటడానికి అనుమతి నిరాకరించే అవకాశం కూడా ఉంది.ఫాస్టాగ్ వాడేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలుప్రయాణానికి ముందే మీ ఫాస్టాగ్ వాలెట్ లో తగినంత బ్యాలెన్స్ ఉందో లేదో సరిచూసుకోవాలి. ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం, 'బ్లాక్ లిస్ట్' లో ఉన్న లేదా ఇనాక్టివ్ గా ఉన్న ఫాస్టాగ్‌లతో టోల్ ప్లాజాలోకి ప్రవేశిస్తే రెట్టింపు టోల్ ఫీజును జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి, మీ ఫాస్టాగ్ కేవైసీ పూర్తి అయ్యిందో లేదో ముందే చెక్ చేసుకోవడం ఉత్తమం.స్మార్ట్ ట్రావెల్ కోసం టిప్స్ఆటో టాప్ - అప్: మీ ఫాస్టాగ్ ను బ్యాంక్ అకౌంట్‌తో లింక్ చేసి ఆటో టాప్ - అప్ ఆప్షన్ ఎంచుకోండి. దీనివల్ల బ్యాలెన్స్ అయిపోతుందనే భయం ఉండదు.యూపీఐ బ్యాకప్: అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి మీ ఫోన్‌లో ఫోన్‌పే, జీపే లేదా భీమ్ వంటి యూపీఐ యాప్స్‌ను సిద్ధంగా ఉంచుకోండి.మై ఫాస్టాగ్ యాప్: మీ టోల్ లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఎప్పటికప్పుడు యాప్‌ను తనిఖీ చేస్తూ ఉండండి.డిజిటల్ చెల్లింపుల వైపు సాగుతున్న ఈ ప్రయాణం వల్ల హైవేలపై ట్రాఫిక్ జామ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కాబట్టి, ప్రయాణీకులు ఇబ్బంది పడకుండా ముందే తమ వాహనాలకు యాక్టివ్ ఫాస్టాగ్ ఉండేలా చూసుకోవాలి.

# ఇరాన్ యుద్ధంలో కొత్త మలుపు

## సైబర్ దాడులను మొదలు పెట్టిన టెహ్రాన్.. బలయిన అమెజాన్..




అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు డిజిటల్ యుద్ధ క్షేత్రానికి మళ్లాయి. బహ్రెయిన్‌లోని ప్రముఖ టెలికాం సంస్థ లక్ష్యంగా ఇరాన్ చేసిన సైబరాబాద్ దాడి అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది.ఇరాన్ మద్దతు ఉన్న సైబర్ గ్రూపులు బహ్రెయిన్‌కు చెందిన అగ్రశ్రేణి టెలికమ్యూనికేషన్ కంపెనీపై దాడి చేశాయి.ఈ కంపెనీ కేవలం బహ్రెయిన్‌కే పరిమితం కాకుండా, అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' కు ఆతిథ్యం ఇస్తుండటం గమనార్హం. అమెరికాకు చెందిన ఒక ప్రముఖ టెక్ కంపెనీ మౌలిక సదుపాయాలపై ఇరాన్ నేరుగా చేసిన మొదటి సైబర్ దాడిగా దీనిని నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ దాడి కారణంగా బహ్రెయిన్‌లోని డిజిటల్ నెట్‌వర్క్‌లు, అమెజాన్ సర్వీసులకు అంతరాయం కలిగింది.గత కొన్ని వారాలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని హెచ్చరిస్తున్న తరుణంలో, ఈ సైబర్ దాడితో తన ప్రతీకారాన్ని తీర్చుకున్నట్లు కనిపిస్తోంది. భౌతిక దాడుల కంటే సైబర్ దాడులు తక్కువ ఖర్చుతో కూడుకున్నవని, అదే సమయంలో ప్రత్యర్థి దేశాల ఆర్థిక, సాంకేతిక వ్యవస్థలను కుప్పకూల్చడానికి ఇవి శక్తివంతమైన ఆయుధాలని ఇరాన్ భావిస్తోంది. ముఖ్యంగా అమెరికా క్లౌడ్ సేవలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్ టెక్ కంపెనీలకు ఇరాన్ ఒక గట్టి హెచ్చరికను పంపింది.ఇరాన్ కథను వచ్చే వారంలో ముగిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన.. బెదిరింపులపై ఇరాన్ ఏమందంటే..ఇరాన్ కథను వచ్చే వారంలో ముగిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన.. బెదిరింపులపై ఇరాన్ ఏమందంటే..మధ్యప్రాచ్యంలో అమెరికాకు బహ్రెయిన్ అత్యంత సన్నిహిత మిత్రదేశం. అమెరికా నౌకాదళానికి చెందిన ఐదవ నౌకాదళం ప్రధాన కార్యాలయం ఇక్కడే ఉంది. అంతేకాకుండా, అబ్రహం ఒప్పందాల తర్వాత ఇజ్రాయెల్‌తో సంబంధాలను మెరుగుపరుచుకున్న గల్ఫ్ దేశాలలో బహ్రెయిన్ ఒకటి. ఈ నేపథ్యంలో, బహ్రెయిన్ యొక్క టెక్ మౌలిక సదుపాయాలను దెబ్బతీయడం ద్వారా అటు అమెరికాను, ఇటు గల్ఫ్ దేశాలను ఇరాన్ హెచ్చరిస్తోంది.ఈ సైబర్ దాడి వార్త బయటకు వచ్చిన వెంటనే అంతర్జాతీయ టెక్ మార్కెట్లలో ఆందోళన మొదలైంది. అమెజాన్ వంటి దిగ్గజ సంస్థల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం ఇరాన్‌పై సైనిక చర్యను ముమ్మరం చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఈ తాజా సైబర్ దాడి అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. రాబోయే రోజుల్లో అమెరికా తన వ్యూహాన్ని మార్చుకుని ఇరాన్ సైబర్ విభాగాలపై కూడా దాడులు చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఆ నౌకలనే అడ్డుకుంటున్నాం

## అమెరికా సెంట్ కామ్ ప్రకటన



ఇరాన్ ఓడరేవులపై అమెరికా పూర్తిస్థాయి సైనిక దిగ్బంధనంఆపరేషన్‌లో పాల్గొంటున్న 10,000 మంది సైనికులు, 12కు పైగా యుద్ధనౌకలుతొలి 24 గంటల్లో 6 వాణిజ్య నౌకలను వెనక్కి పంపిన బలగాలుఏ దేశ నౌక అయినా ఇరాన్ పోర్టులకు వస్తే నిలిపివేస్తామని స్పష్టీకరణహర్మూజ్ జలసంధిలో ఇతర దేశాల నౌకల రాకపోకలకు స్వేచ్ఛఅంతర్జాతీయ జలాల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసేలా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ ఓడరేవులను పూర్తిగా దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని అన్ని ఇరాన్ పోర్టుల నుంచి ఏ నౌక బయటకు వెళ్లకుండా, లోపలికి రాకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. ఈ భారీ సైనిక ఆపరేషన్ కోసం 10,000 మందికి పైగా అమెరికా నావికులు, మెరైన్లు, వైమానిక దళ సిబ్బందిని రంగంలోకి దించింది. ఈ మిషన్ కోసం డజనుకు పైగా యుద్ధనౌకలు, వందకు పైగా యుద్ధ, నిఘా విమానాలను మోహరించింది.దిగ్బంధనం ప్రారంభమైన తొలి 24 గంటల్లోనే దీని ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఇరాన్ ఓడరేవుల నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క నౌక కూడా ఈ సైనిక వలయాన్ని దాటి ముందుకు వెళ్లలేకపోయింది. ఈ క్రమంలో, అమెరికా బలగాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి ఆరు వాణిజ్య నౌకలు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుని తిరిగి ఇరాన్‌లోని గల్ఫ్ ఆఫ్ ఒమన్ పోర్టులోకి ప్రవేశించాయి. ఈ దిగ్బంధనాన్ని ఏ దేశ నౌకపైనా పక్షపాతం లేకుండా అమలు చేస్తున్నామని, ఇరాన్ పోర్టులకు వెళ్లే లేదా అక్కడి నుంచి బయలుదేరే ఏ నౌకనైనా నిలిపివేస్తామని అమెరికా స్పష్టం చేసింది.అయితే, ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే ఇతర నౌకల స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం ఉండదని హామీ ఇచ్చింది. కేవలం ఇరాన్ పోర్టులకు వెళ్లే లేదా వచ్చే నౌకలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని, మిగిలిన రవాణా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది.ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా ఒక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, యాంఫిబియస్ అసాల్ట్ షిప్, గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్లు, లిట్టోరల్ కంబాట్ షిప్ వంటి అత్యాధునిక యుద్ధనౌకలు పాల్గొంటున్నాయి. వీటితో పాటు ఫైటర్ జెట్లు, డ్రోన్లు, ఇంధనం నింపే విమానాలు, నిఘా విమానాలు నిరంతరం గగనతలం నుంచి పహారా కాస్తున్నాయి. ఈ మేరకు అమెరికా సెంట్రల్ మిలిటరీ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది.



# ‘పెద్ది’ ట్రైలర్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం.. స్పెషల్ అప్‌డేట్ ఇచ్చిన రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని సృష్టించింది. విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. ఇప్పుడు అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశం పెద్ది ట్రైలర్. ఈ ట్రైలర్ విడుదల కోసం సినీ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సమయంలో చిత్రబృందం మరో భారీ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించిన మేకర్స్, తాజాగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ స్వయంగా ఓ ప్రత్యేక గ్లింప్స్ ద్వారా అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. “ఇప్పటివరకు మీరు పాటలు, గ్లింప్స్ చూశారు.. ఇక ఇప్పుడు అసలు బ్లాస్ట్ చూడబోతున్నారు” అంటూ అభిమానుల్లో ఆసక్తిని పెంచేలా రామ్ చరణ్ సందేశం ఇచ్చారు. ఈ మాటలతో సోషల్ మీడియాలో పెద్ది ట్రైలర్‌పై చర్చలు మరింత పెరిగిపోయాయి. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ వేదికగా ఈ గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో అభిమానులు, సినీ ప్రముఖులు పాల్గొనే అవకాశమున్న ఈ ఈవెంట్‌పై ఇప్పుడు ప్రత్యేక ఆసక్తి నెలకొంది. స్పోర్ట్స్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో గ్రామీణ నేపథ్యంలో కనిపించిన చరణ్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన అందించిన పాటలకు ఇప్పటికే మంచి స్పందన లభించింది. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు ప్రత్యేక బలంగా నిలుస్తుందని చిత్రబృందం భావిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్ విడుదలతో సినిమా అంచనాలు మరింత పెరుగుతాయా? అభిమానులు ఆశిస్తున్న స్థాయిలో ఈ ట్రైలర్ ఉండబోతుందా? అన్న ఆసక్తి ఇప్పుడు అందరిలో కనిపిస్తోంది.

# తెలుగు క్రికెటర్‌తో శ్రీలీల డేటింగ్..!

కన్నడ ముద్దుగుమ్మ, హీరోయిన్ శ్రీలీల గురించి టాలీవుడ్ ప్రేక్షకులకు చెప్పాల్సిన పనిలేదు. ఈ ముద్దుగుమ్మ స్టార్ హీరోల సరసన మెప్పించింది. ఈ ఏడాది పరాశక్తి చిత్రంతో తమిళ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈ కన్నడభామ ప్రస్తుతం ధనుష్‌కు జంటగా కనిపించనున్నారు. తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. ఈ ముద్దుగుమ్మపై గతంలో రూమర్స్ వినిపించాయి. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో డేటింగ్‌లో ఉందంటూ వార్తలొచ్చాయి. వినాయక చవితి వేడుకల కోసం ఆమె తన తల్లితో కలిసి ముంబయిలోని కార్తీక్ ఇంటికి వెళ్లడంతో పుకార్లు వైరలయ్యాయి. అదే సమయంలో తనకు డాక్టర్ కోడలు కావాలని కార్తీక్ ఆర్యన్ తల్లి చెప్పడంతో మరింత ఆజ్యం పోసింది. కానీ వీటిపై ఎవరూ కూడా క్లారిటీ ఇవ్వలేదు.

తాజాగా శ్రీలీలపై మరోసారి డేటింగ్ రూమర్స్ సోషల్ మీడియాలో గుప్పుమంటున్నాయి. ఈ సారి ఏకంగా టీమిండియా క్రికెటర్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ కథనాలొస్తున్నాయి. మన తెలుగువాడు, యంగ్ క్రికెటర్‌తో డేటింగ్ చేస్తోందని కథనాలు మొదలయ్యాయి.

ఏడాదిగా రూమర్స్..

శ్రీలీల, తిలక్ వర్మ ప్రేమలో ఉన్నారని గతేడాది నుంచి సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇటీవల వీరిద్దరూ కలిసి కనిపించారని వార్తలు రావడంతో రూమర్స్‌కు మరింత బలం చేకూరుతోంది. దాదాపు ఆరు నెలల క్రితమే శ్రీలీల తన తల్లితో కలిసి తిరుమలను సందర్శించింది. అదే సమయంలో తిలక్ వర్మ కూడా అక్కడే ఉన్నట్లు సమాచారం. ఆ తర్వాత ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా శ్రీలీల, ఆమె తల్లితో పాటు ముంబయి ఇండియన్స్ ఆటగాళ్లతో కలిసి కనిపించడంతో రూమర్స్ మరింత బలపడుతున్నాయి. అయితే తమపై వస్తున్న వార్తలపై ఇప్పటి వరకు ఎవరు కూడా స్పందించలేదు.



# ‘త్రికాల’గా వస్తున్న శ్రద్ధాదాస్.. రిలీజ్ డేట్ ఫిక్స్!




భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న రహస్యాలను ఆధారంగా చేసుకుని రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ ‘త్రికాల’ మే 29న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. హీరోయిన్ శ్రద్ధదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ ఫేమ్ మహేంద్రన్, అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి మణి తెల్లగూటి కథ, దర్శకత్వం వహించగా, రాధిక--శ్రీనివాస్ నిర్మించారు. చాగంటి ప్రొడక్షన్ ఎల్ఎల్‌బి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతుంది. ఇటీవలి కాలంలో మైథలాజికల్ టచ్‌తో వచ్చిన థ్రిల్లర్ చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో ‘త్రికాల’పై కూడా ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన హైక్వాలిటీ వీఎఫ్ఎక్స్ ఈ సినిమాకు ప్రధాన బలం కానుందని చిత్రబృందం చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా మాస్టర్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అజయ్ పవర్‌ఫుల్ పాత్ర, శ్రద్ధాదాస్ కొత్త లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ...“ప్రపంచంపై చీకటి కమ్ముకున్న సమయంలో వెలుగుగా అవతరించే శక్తి చుట్టూ ‘త్రికాల’ కథ తిరుగుతుంది. భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న కొన్ని ఆధ్యాత్మిక రహస్యాలను థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి తెరకెక్కించాం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులకు ‘త్రికాల’ ఒక కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకం ఉంది” అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ... సరికొత్త కాన్సెప్ట్‌తో, మైథలాజికల్ టచ్‌తో రూపొందిన ‘త్రికాల’ ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆసక్తి.. వంటి అంశాలు కలిసిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త ఫీలింగ్ ఇస్తుంది’ అని పేర్కొన్నారు.ఈ సినిమాకు హర్షవర్ధన్ రమేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# వెంకటేశ్ -- త్రివిక్రమ్ సినిమాలో స్పెషల్ సర్‌ప్రైజ్

**పాత హిట్ పాటకు రీమిక్స్ ప్లాన్!**

టాలీవుడ్‌లో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో హీరో వెంకటేష్- దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కూడా ఒకటి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ కథా నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వినోదంతో పాటు భావోద్వేగాలు, యాక్షన్ అంశాలు కూడా ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో ప్రేక్షకులకు ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇవ్వడానికి చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ గతంలో నటించిన ఓ హిట్ సినిమాలోని పాపులర్ పాటను కొత్తగా రీమిక్స్ చేసి ఈ సినిమాలో ఉపయోగించే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఏ పాటను ఎంపిక చేశారన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. సాధారణంగా త్రివిక్రమ్ తన సినిమాల్లో సంగీతం, సంభాషణలు, వినోదం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా పాత క్లాసిక్ అంశాలను కొత్త తరానికి తగ్గట్టుగా అందించడంలో ఆయనకు ప్రత్యేక శైలి ఉంది. దీంతో వెంకటేశ్ పాత సినిమా పాటను కొత్తగా ఎలా చూపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. ఇక ఈ సినిమా కేవలం కుటుంబ కథతో మాత్రమే కాకుండా పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా రూపొందనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు ప్రేక్షకులను నవ్వించే కామెడీ ట్రాక్ కూడా కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా వెంకటేశ్ కామెడీ టైమింగ్‌కు త్రివిక్రమ్ రచన జతకావడంతో మరోసారి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. త్రివిక్రమ్ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రీ-ప్రొడక్షన్ నుంచి ప్రతి అంశాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం షూటింగ్ పూర్తి చేసి వేసవి సీజన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. కాగా, వెంకటేశ్ -- త్రివిక్రమ్ అనుబంధం కొత్తది కాదు. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పని చేశారు. ఆ సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు చాలా సంవత్సరాల తర్వాత వీరిద్దరూ నేరుగా హీరో -- దర్శకుడిగా కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.




# రజినీకాంత్ జైలర్ 2లో గెస్ట్ రోల్స్‌లో ఎవరెవరు కనిపించబోతున్నారంటే..?

సూపర్ స్టార్ రజినీకాంత్ క్రేజీ లైనప్‌లో ఒకటి జైలర్ సీక్వెల్ జైలర్ 2 కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడని తెలిసిందే. సీక్వెల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. జైలర్ 2లో ముత్తువేల్ పాండ్యన్ (తలైవా పాత్ర పేరు) మరింత పవర్ ఫుల్ రోల్‌లో చూపించబోతున్నాడట. నెల్సన్ దిలీప్ కుమార్ మైండ్ బ్లోయింగ్ స్క్రీన్ ప్లే ఐడియా ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయనుందని ఇన్‌సైడ్ టాక్. ఫస్ట్ పార్ట్ ముత్తువేల్ పాండ్యన్ పదవీ విరమణకు ముందు జీవితాన్ని చూపించే ప్రీక్వెల్‌గా ఉండనుండగా.. సెకండాఫ్ పూర్తి స్థాయి సీక్వెల్‌గా రానుందట. జైలర్ 2లో పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ ఎస్ జే సూర్య విలన్‌గా కనిపించబోతున్నాడని సమాచారం. గెస్ట్ అప్పీరియన్స్ రోల్స్‌లో మోహన్ లాల్, విజయ్ సేతుపతి, శివరాజ్ కుమార్ కనిపించనున్నారని టాక్. ఫస్ట్ పార్టులో విలన్‌గా కనిపించి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన వినాయకన్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో కనిపించనున్నాడట. ఇక అనిరుధ్ రవిచందర్ అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో మాస్ ఫీస్ట్‌లా జైలర్ 2 ఉండబోతుందన్న వార్తలు ఇప్పుడు అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాయి. తాజా టాక్ ప్రకారం సెప్టెంబర్ 4 నుంచి జైలర్ 2 వేట మొదలు కానుంది.



PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com